
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 19, జులై 2024




# దమ్మపేట పట్టణం జలమయం..

-నీట మునిగిన ప్రధాన రహదారి..గాయత్రి నగర్.. మోడల్ కాలనీ...
-వరద నీటితో నివాసాలు జలప్రళయం...




2 లో..

# లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు

## అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే

- పథకాలు అందలేదన్నమాట నా  దృష్టికి రావద్దు
- వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి
- మహిళా సంఘాల కోసం ఎన్ఆర్‌జిఎస్ నిధుల ద్వారా ఓపెన్ షెడ్లు నిర్మించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

2 లో..




చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు లబ్ధిదారులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పైనే ఉందని  జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం  చంద్రుగొండ మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా పర్యటించి ప్రభుత్వ పథకాల అమలు తీరుపట్ల లబ్ధిదారులను నేరుగా కలిసి తెలుసుకున్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాల కల్పనకు కృషి

- ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని కలిగించాలి
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
-జూనియర్ కళాశాలలో రోడ్డు, బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



2 లో..

కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాని, ఇప్పటికే నియోజకవర్గంలోని కళాశాలలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబులు, నూతన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు, ఏర్పాటు చేయనున్న తాగునీరు బోరుకు గురువారం అయన శంకుస్థాపన చేశారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు




2 లో..

# పిడుగు పడి  అన్నదమ్ములు మృతి..

-గ్రామస్తులతో పొలం వెళ్లినవిన్నారులు..
-మరో ఇద్దరికి తీవ్ర అస్వస్థత...
-జేమేదార్ బంజరలో తీవ్ర విషాదం.....



3 లో..

# జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలు

-బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)-  రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలుపై అన్ని బ్యాంకుల అధికారులతో గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.




2 లో..

# లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే



ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో గృహజ్యోతి దరఖాస్తుల సవరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గృహజ్యోతి, దరఖాస్తులు తీసుకున్న సమయంలో కొన్ని అప్లికేషన్స్ ఆన్ లైన్‌లో అప్లోడ్ చేసే సమయంలో సరిగ్గా అప్లోడ్ చేయకపోవడం వల్ల సిస్టమ్‌లో నాట్ అప్లోడ్ అని చూపిస్తున్నాయని,దానికి సంబంధించిన ఎడిటింగ్ ఆప్షన్ ఇవ్వకపోవడంతో కొన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఎంపీడీవో బి అశోక్ కలెక్టర్ దిష్టికి తీసుకెళ్లారు. గృహలక్ష్మి సంబంధించిన దరఖాస్తులు కార్యాలయానికి వచ్చిన వెంటనే సరిచేసి పంపించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ అక్కడినుంచి దామరచర్ల, అయ్యన్నపాలెం, గ్రామాల్లో పర్యటించి ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, అందుతున్న లబ్ధిదారులను, కలిసి పథకం తీరుపట్ల అడిగి తెలుసుకున్నారు.ఈ పథకాల ద్వారా ఆదా అవుతున్న డబ్బులను పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో వర్షం నీరు నిలువ లేకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని పిఆర్‌డిఈ కి సూచించారు. అలాగే జూలూరుపాడు రోడ్ కు ఇరువైపులా నిర్మించబోయే డ్రైనేజీ నిర్మాణం గురించి అధికారులను, గ్రామస్తుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం



పట్ల లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కొంతమంది లబ్ధిదారులు దరఖాస్తు చేసే సమయంలో ఆధార్ కార్డు నెంబర్లు, రేషన్ కార్డు నెంబర్లు, కరెంట్ బిల్లు నెంబర్లు, తప్పుగా నమోదు చేయడం ద్వారా వారికి పథకాలు అందడం లేదన్నారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి సవరణలు చేయించుకొని లబ్ధి పొందాలన్నారు. అధికారులు కూడా గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకోవాలన్నారు. అందని వారి వివరాలు సేకరించి వారికి ఎందుకు అందటం లేదో పరిశీలించి వారు అర్హులు అయితే వారికి కూడా పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలు తమకు అందటం లేదని లబ్ధిదారులు తన దృష్టికి తీసుకురాకుండా చేయాలన్నారు. రైతులు మిర్చి, పత్తి, వరి, పంటలే కాకుండా ఉద్యాన పంటలపై దృష్టి సారించేలా ఉద్యాన పంటల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉపాధి హామీ అదికారులు, కలిసి రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యాన పంటల ద్వారా రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం, లాభాల గురించి, రైతులకు అర్థమయ్యేలా తెలపాలన్నారు. మహిళా సంఘాల కోసం ఉపాధి హామీ పథకం నిధులతో ఓపెన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. దీని ద్వారా మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులు, సరుకులు, విక్రయించేందుకు వీలుగా ఉంటుందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పంచాయతీరాజ్, వైద్యశాఖ అధికారులు, గ్రామాల్లో సమన్వయం చేసుకుని ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ ధారా వెంకటేశ్వర్లు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, వైద్యాధికారి కనకం తనూజా, విద్యుత్ ఏఈ ఎంఎల్ నర్సింహారావు, ఏంఈఓ సత్యనారాయణ, ఏఓ నవీన్, ఏపీఎం సంతోష్, ఆర్ఐ ముత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట పట్టణం జలమయం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– గత రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షానికి పట్టణం జలమయం అయ్యి ప్రధాన రహదారి స్తంభించింది. వాహనదారులు ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్న వరద నీటిని చూసి భయంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిపివేశారు. ద్విచక్ర వాహనదారులు అయితే రోడ్లపై కనిపించలేదు.పట్టణంలో మోడల్ కాలనీ ఎగువ ప్రాంతం నుండి గాయత్రి నగర్‌లోనికి భారీగా వరద నీరు ఇళ్లల్లోకి ప్రవేశించి ఇళ్లను జలమయం చేశాయి.ఎన్నో సంవత్సరాలుగా గాయత్రి నగర్ వాసులను పట్టిపీడిస్తున్న సమస్య సమస్యగానే వర్ధిల్లుతుంది.డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎగువ నుండి వచ్చే నీరు రోడ్లపైకి చేరి ఎటు వెళ్ళాలో అర్థం కాని పరిస్థితిలలో పల్లం ప్రాంతంలో ఉన్న ఇళ్లల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. ఇది ఇలా ఉంటే వర్షాకాలంలోనే ఈ ప్రాంతం అధికారులకు రాజకీయ నాయకులకు గుర్తుకు రావడం కొసమెరుపు.గత ఏడాది వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఏర్పడినప్పుడు అప్పటి జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పర్యటనలో భాగంగా ప్రధాన రహదారిపై నీరు నిలిచి ఉండటం స్వయంగా పరిశీలించారు.సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఈ సమస్యను ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వరద చేరినప్పుడు హడావుడి చేసే అధికారులు రాజకీయ నాయకులు వరద తగ్గిన తర్వాత సమస్యను పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెలుగులు వెదజల్లే సెంట్రల్ లైటింగ్ లతో పనిలేదని పట్టణంలో ఉన్న అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి నివాసాలలోకి వరద నీరు చేరకుండా అధికారులు పాలకులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో పట్టణవాసులు ఏకతాటిపైకి వచ్చి ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.



## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య(మేజర్‌న్యూస్)–ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నదని, కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా డిడిఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాల కల్పనకు కృషి

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందనే నమ్మకాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల్లో కల్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులే చదువుతారని భావన తొలిగినప్పుడే ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం అవుతాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు, పాలిటెక్నిక్, ఐటిసి, జూనియర్, డిగ్రీ కళాశాలు, పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాలు నిర్మించేందుకు, సౌకర్యాల కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరికోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధితశాఖ మంత్రికి, ఉన్నతాధికారులకు లేఖలు అందించామని తెలిపారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ రాము, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, వైస్ ప్రిన్సిపల్ జాస్తి రమేష్ బాబు, నాయకులు వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, జర్పుల ఉపేందర్, ఖయూమ్, లెక్చరర్లు, సిబ్బంది బండి వెంకటేశ్వరరావు సముద్రాల శ్రీనివాస్ బండి లక్ష్మణ్, శ్రీరాములు, నరసింహారావు, శ్రీనివాస్, హసీనా, అనిత, శంకర్, మేరీ, శంకర్, రాజేందర్, హీనకనకవల్లి, జానీ, శిరీష, గిరి, శ్రీరాములు, రాజారామ్, రాజు, అచ్యుతరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో రూ 1లక్ష లోపు రుణాల మాఫీ క్రింద 28018 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. గుర్తించిన లబ్ధిదారులందరికీ తమ బ్యాంక్ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని బ్యాంకుల అధికారులు రుణమాఫీ డబ్బులను రైతులకు అందించాలని మరే ఇతర రుణములకు ఈ డబ్బులను నిలుపదల చేయరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులు రుణమాఫీ పథకం డబ్బులను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణమాఫీ పథకం కింద భూమి కలిగి ఉన్న రైతు ప్రతి కుటుంబానికి రూ 2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. 2018 డిసెంబర్ 12 తేదీన లేదా ఆ తర్వాత మంజూరు అయినా లేక రెన్యువల్ అయినా రుణాలకు, 2023 డిసెంబర్ 9 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా గురువారం రూ 1లక్ష లోపు రుణాలు అన్నీ మాఫీ అవుతాయని తెలిపారు. పంట రుణమాఫీ పథకం గురించి సందేహాలు, ఇబ్బందుల పరిష్కారానికి పరిష్కార విభాగము ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు తమ ఇబ్బందులను ఈ పరిష్కార విభాగంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా హెల్ప్ డెస్క్ నెంబర్ల జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ 7416442798 , వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ 9550226672 సంప్రదించి రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి ,అన్ని బ్యాంకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనందించడం ప్రభుత్వం భాద్యత

**– కళ్యాణలక్ష్మి పథకం ఆడపిల్లల జీవితాలకు భరోసా**
**–ఎమ్మెల్యే  కూనంనేని సాంబశివరావు**
**– 160 మంది లబ్ధిదారులకు 1.60కోట్ల విలువగల చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే**

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్న్యూస్)– పేద కుటుంబాలకు, పేదింటి ఆడపిల్లల భవిష్యత్తుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం భరోసా అని, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఈ పథకం మనోధైర్యాన్ని కల్పిస్తుందని, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో ఎంపికైన 160 లబ్దిదారులకు రూ.1కోటి 60లక్షల 18వేల 560ల విలువగల చెక్కులను గురువారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒకింత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి అర్హులైన వారికి కూడా తులం బంగారం అందించేవిదంగా చెర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు దరఖాస్తుల లోటుపాట్లు సరిచేసి అందరికి పథకం అమలయ్యే విదంగా చొరవ తీసుకోవాలని సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 46మంది లబ్దిదారులకు, కొత్తగూడెం మండలంలో 76 మందికి, చుంచుపల్లి మండలంలో 30 మందికి, సుజాతనగర్ మండలంలో 8 మందికి ఈ పథకం మంజూరైనట్లు తెలిపారు.ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసికోవాలని కోరారు, చెక్కులు అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ





కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చుంచుపల్లి తహసిల్దార్ కృష్ణ,కొత్తగూడెం తాసిల్దార్ దొడ్డ పుల్లయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సుజాత నగర్ ఎంపీపీ పద్మావతి, చుంచుపల్లి మండల ఎంపీపీ శాంతి,లక్ష్మీదేవిపల్లి మండలం ఎంపీపీ సోనీ,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ ధర్మారాజు, వార్డు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల విస్తరణకు సబ్సిడీ..

**–మండల ఉద్యానవన శాఖ అధికారి సందీప్**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఉద్యాన పంటల సాగు విస్తారణకు రైతులకు పలు రకాల పథకాల క్రింద తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తున్నట్లు మండల ఉద్యానవన శాఖ అధికారి సందీప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, పూల సాగు, పండ్ల, తోటలను పెంపొందించేందుకు రైతులను ఆకర్షించేలా కొన్ని రకాల సబ్సిడీలు ఇస్తున్నామన్నారు. పండ్ల తోటలు :– టిష్యూ కలర్ అరటి– రూ 40,700 లు బొప్పాయి రూ 28600లు, జామ రూ 29,332, సీతాఫలం - 42,400, డ్రాగన్ ఫ్రూట్ రూ 1 లక్ష 60 వేలు, చింత రూ 6వేలు హెక్టారుకు సబ్సిడీస్తుందని తెలిపారు. ఆర్కే వి వై పథకం ద్వారా కూరగాయల శాస్త పంటలకు అర(1/2) ఎకరానికి రూ 50 వేల సబ్సిడీ, సూక్ష్మ నీటి సేద్య కింద ఆయిల్ ఫామ్ కొబ్బరి జామ మామిడి కూరగాయల తదితర పండ్ల తోటలకు ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం బీసీ సన్న చిన్న కారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం లభించనన్నారు. వెదురు మిషన్ ద్వారా ఎదురు మొక్కలు చేలు గట్ల మీద, తోట వేసుకునేదుకు ఎకరాకు రూ 20 వేలు, తేనెటీగల పెంపకానికి కావలసిన పరికరాలను కూడా రాయితీ అందిస్తుందన్నారు. ఉద్యానవన పంటలపై ఆసక్తి ఉన్న రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, జిరాక్స్, మొక్కల కొనుగోలు రసీదు తో మండల ఉద్యానవన శాఖ అధికారి (8977714128) ని సంప్రదిస్తే సబ్సిడీ పొందగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతుల డబ్బులు దోచుకునే సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**– ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్  బత్తుల సత్యనారాయణ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– రైతన్నలకు లబ్ధి చేకూరడం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ కేటుగాళ్లు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్స్ యాప్ లో పంపే ఏ పీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయ కూడదని, రుణమాఫీ పొందే రైతులు సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కోరారు.మొబైల్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేస్తే వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుందని, అంతే కాకుండా కాంటాక్ట్స్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్తున్నదన్నారు. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే, యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారన్నారు. ట్రేండింగ్‌లో ఉన్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారని, కాబట్టి ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలోను ఓపెన్ చెయ్యకూడదని సీఐ చెప్పారు. ఒకవేళ మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రి ఇన్‌స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చేయాలని సూచించారు. నేపద్యంలో ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యాలని సూచించారు.

# పిడుగు పడి  అన్నదమ్ములు మృతి..

**–గ్రామస్తులతో పొలం వెల్లిన చిన్నారులు..**
**–మరో ఇద్దరికీ తీవ్ర అస్వస్థత...**
**–జేమేదార్ బంజరలో తీవ్ర విషాదం.....**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు పిడుగు పడి మృతి చెందడంతో తల్లిదండ్రుల ఆర్తనాదాలు మిన్నంటి పలువురిని కంటతడి పెట్టించాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మండల పరిధిలోని జమేదార్ బంజర గ్రామంలో గురువారం గ్రామాన్ని విషాదం చుట్టేసింది. బంజరు గ్రామానికి చెందిన బొర్రా చందు (15) బొర్రా సిద్దు (11) పిడుగు పాటుకు గురి అవడంతో ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలలోకి వెళితే సిద్దు.. చందు ఇద్దరు అన్నదమ్ములు బుధవారం నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు పొలాలకు వెళుతున్న ఇంటి పక్కనవాళ్లతో ఇద్దరు చిన్నారులు పొలాని వెళ్లారు. పొలం వద్దకు చేరుకున్న కొద్ది సేపటికే పిడుగు రూపంలో ఇద్దరు చిన్నారులను మృత్యువు కబళించింది. ఈ క్రమంలోనే ఒక్కసారిగా మెరుపులతో కళ్ళు మసకబారిన క్షణంలోనే ఇద్దరు చిన్నారులపై పిడుగు పడి ఇద్దరు అన్నదమ్ములు మృత్యు వడిలోకి వెళ్లిపోయారు. మృతి చెందిన పిల్లలతో పాటు ఉన్న గ్రామ వాసులు గడ్డం దుర్గమ్మ, సున్నం తిరుపతయ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. వీరి కళ్ళు చేతులు సచ్చుపడి ఏమి జరిగిందో అర్థం కానీ పరిస్థితులలో ఉన్నారు. ఈ దిశలో పిడుగు పాటుకు ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడంతో జేమేదార్ బంజర గ్రామ వాసులు తీవ్ర విషాదంలో కురుకుపోయారు. తల్లితండ్రులు కొడుకుల మరణంతో కోలుకోలేని స్థితిలో ఉన్నారు. తల్లి తండ్రులు ఇద్దరూ కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రైతులకు వరం

**– రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 2 లక్షల రుణమాఫీ పథకం రైతులకు వరం అని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబురాలు నిర్వహించారు. భారత పార్లమెంట్ ప్రతిపక్ష నేత (లీడర్ ఆఫ్ అపోజిషన్), అఖిల భారత కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. కృతజ్ఞత ప్రదర్శన నిర్వహించారు. బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా కొత్వాల ప్రసంగిస్తూ ఎన్నికల వాగ్ధానాలలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించి, ఆచరణలో పెడుతున్న 2 లక్షల రైతు రుణమాఫీ చారిత్రాత్మకమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1 లక్ష లోపు రుణమాఫీ సుమారు 28 వేల మంది రైతులకు సుమారు రూ 132 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పాలనా సాగిస్తున్నదన్నారు. ఆగస్టు 15 తేదీలోగా అర్హులైన వారందరికీ రూ 2 లక్షల రుణమాఫీ చేకూరుతుందన్నారు.అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజల పక్షాన నిలబడి పరిపాలన సాగిస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఎస్‌విఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, భువన సుందర్ రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బద్ది కిషోర్, చింత నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కలగట్ల నాగిరెడ్డి, సోమా వెంకట్ రెడ్డి, నందా నాయక్, ఉపేందర్ నాయక్, మూడు ఉషరాణి, గంధం నర్సింహారావు, బానోత్ బాలాజీ, రామ్మూర్తి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, వసుమల్ల సుందర్ రావు, కామాచారి, సతీష్, దేవా, ప్రసాద్, మసనం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మృతి చెందిన పిల్లల మృతదేహాలను సందర్శించిన ఎమ్మెల్యే జారే...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని జమేదార్ బంజర గ్రామానికి చెందిన సిద్దు, చందు, అనే అన్నదమ్ములు పొలం వద్ద పిడుగుపాటుకు మృతి చెందగా సమాచారం అందుకున్న అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం సిద్దు, చందు మృతదేహాలను సందర్శించి తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ క్రమంలోనే వర్షాలు పడే సమయంలో వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండేలా చూసుకోవాలని ఆయన గ్రామస్తులను కోరారు. సందర్శించిన వారిలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ ఉన్నారు.

# రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునర్ వైభవాన్ని చాటుకుంటుంది





**– టిడిపి నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో బిక్కని నరసింహులు**

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునర్ వైభవాన్ని చాటుకుంటుందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బిక్కని నరసింహులు పేర్కొన్నారు. పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ జెండా పండుగ కార్యక్రమం అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని నరసింహులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం అంచలంచెలుగా పుంజుకుంటుందని, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లీ రాష్ట్ర పగ్గాలు చేపడుతుందని ఆయన అన్నారు. ఇల్లందు ప్రాంతంలో పార్టీ చెక్కుచెదరలేదని ముద్రగడ వంశీ నాయకత్వంలో అనేక ప్రజా సమస్యలపై పోరాటాన్ని నిర్వహిస్తూ పార్టీ ప్రతిష్టను పెంచుతున్నాడని ఆయన కితాబిచ్చారు. నూతన అధ్యక్షుని ఎంపిక అనంతరం పార్టీ భవిష్యత్ కార్యక్రమాలను నిర్ణయిస్తారని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుంటామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు, ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప నేటి పాలకులు పేద, బడుగు, బలహీన వర్గాల కోసం చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. కార్యక్రమానికి ముందుగా పార్టీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్జి కొండబాల కరుణాకర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామి దొర, పినపాక నియోజకవర్గ నాయకులు వాటం నారాయణ,లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలేంపాటి అప్పారావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు,బయ్యారం అధ్యక్షులు కోటేశ్వరరావు, కారు నర్సన్న, శ్యామ్ తివారి, కోమ్మినేని సత్యనారాయణ, పుచ్చకాయల సత్యనారాయణ,దాసరి గోపాల్,



కృష్ణ,కొబ్బరి శివస్. ఎస్ కె హైమద్, కడారి నటరాజ్,జె కె జానీ,వాసం విజయ, జ్యోతి,పెంట్యాల శ్రీను, పిడమర్తి రమేష్, కమలాకర్, రాంబాబు,కత్తి సత్యం,పోలూరు రామారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లి రాజును పరామర్శించిన మడత వెంకట్ గౌడ్



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–ఖమ్మం పట్టణంలోని గణేష్ చెస్ట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బొల్లి రాజును ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ గురువారం పరామర్శించారు. సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకొని ఆస్పత్రి వైద్యులకు మెరుగైన వైద్యాన్ని అందించవలసిందిగా గౌడ్ కోరారు.

## రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరిని కలిసిన గోచికొండ శ్రీదేవి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఫైర్ బ్రాండ్ ,మాజీ కేంద్రమంత్రి, జిల్లా ఆడపడుచు , రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని బుధవారం ఉదయం ఖమ్మంలో టిపిసిసి రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేణుకా చౌదరి శ్రీదేవిని ఇల్లందు నియోజకవర్గం గురించి అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీనీ పట్టుకొని వున్న ప్రతి కార్యకర్తకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయం చేస్తారని తెలిపినట్లు శ్రీదేవి పేర్కొన్నారు.

## వివో ఏ ఆశ కార్యకర్తల డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి, కోశాధికారి పద్మ**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)– వివోఏ, ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటి జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో వివో ఏ,లు ఆశా ,కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే తెల్లం మాట్లాడుతూ వివోఏలు కేవలం రూ 5వేలు వేతనం తీసుకుంటూ పనిచేయటం చాలా బాధాకరమని అలాగే ఆశా కార్యకర్తలు కూడా 24 గంటలు పని చేస్తున్నారని వారి సమస్యల మీద తనకు పూర్తి అవగాహన ఉందని, తానూ గతంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేసినప్పుడు వారి ఇబ్బందులు స్వయంగా పరిశీలించినానని వారి సమస్యల పై ఈనెల 24 నుండి జరగబోవు అసెంబ్లీ సమావేశాల్లో తప్పనిసరిగా ఈ సమస్యలను ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వివో లు ఆశ వర్కర్స్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడారు. టిఆర్ఎస్ సర్కార్ హయాంలో వివోఏలు ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో ఎన్నెన్నో సమ్మె కార్యక్రమాలు నిర్వహించామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చెయ్యాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సిఐటియు నేతృత్వంలో చేపట్టిన సమ్మె శిబిరాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించి కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా వివోఏ , ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు చేసిన వాగ్దానాలను వారు గుర్తు చేశారు. కావున తక్షణమే వివో ఏ లను ఆశ కార్యకర్తలను రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ 26,వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, రావలసిన బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలని ,పని భారం తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈ నెల 24 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వీరి డిమాండ్లను ఉంచాలని వెంటనే పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వివో ఏ ల జిల్లా ట్రెజరర్ చంద్ర లీల, భద్రాచలం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, చర్ల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, మీన, అలివేలు వెంకట నరసమ్మ ,సిఐటియు నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ నేత రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు

**–ఈసం శంకర్, పూణేంకుమార్, షేక్ యాకుబ్ షావలి.**







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జాతీయ నేత రాయల చంద్రశేఖర్ (70) బుధవారం రైలు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఇల్లందు పట్టణ మండల డివిజన్ కార్యదర్శిలు ఈసం శంకర్, పూనం కుమార్, యాకూబ్ షావలి చింతిస్తూ ఆయనకు ఆ పార్టీ డివిజన్‌ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం ఎస్ఆర్, బిజెఆర్ విద్యార్థి ఎన్నికలలో జాయింట్ సెక్రటరీగా గెలుపొంది విద్యార్థుల సమస్యల కోసం పనిచేశాడని, రాయల చంద్రశేఖర్ తన జీవితమంతా విప్లవ రాజకీయాలలో ఉంటూ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ విప్లవోద్యమానికి అంకితమై ప్రజల తరఫున నిలబడ్డాడని అన్నారు. అతి చిన్న వయసులోనే విప్లవ సాయుధ భలగాలలో చేరి 1979 కాలంలో పశ్చిమగోదావరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మణుగూరు, ఇల్లందు, వరంగల్ జిల్లాలలో అడవి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడని, పార్టీ నిర్ణయం మేరకు ఏజెన్సీ, మైదాన ప్రాంతాలలో ఎక్కడ అంటే అక్కడ పనిచేసేందుకు సిద్ధపడ్డాడని వారు తెలిపారు. రాయల చంద్రశేఖర్ విప్లవ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలలో నేటి తరం ఉత్తేజంగా ఉద్యమించేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఇల్లందుతో విడరాని బంధాన్ని ఏర్పరచుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఎంపీటీసీ బిచ్చ,మాజీ సర్పంచ్ శ్రీరామ్ కోటయ్య, అజయ్, బొర్రా వెంకన్న, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పృథ్వి, ఇల్లందు గుండాల మండలం కమిటీ సభ్యులు ముఖ్యులుతదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తిస్తుంది

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన రైతు రుణమాఫీ అర్హులైన రైతులకే వర్తిస్తుందని మొదటి విడతగా రూ 1లక్ష రుణం ఉన్నవారికి, రెండవ విడతగా రూ 1,లక్ష 50, వేలు రుణం ఉన్నవారికి, మూడవ విడతగా రూ 2 లక్షల రుణం ఉన్నవారికి రైతు రుణమాఫీ నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ పై ఏవైనా సందేహాలు ఉంటే ప్రతి మంగళవారం రైతు వేదికలో నిర్వహించే సమావేశంలో తమకు తెలిపి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఈఓ బాలరాజు, వివిధ గ్రామాల రైతులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఋణ మాఫీతో రైతుకు అభయ హస్తం

**ఋణ మాఫీ చారిత్రాత్మక నిర్ణయం**

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**భాగం ప్రభాకర్ చౌదరి**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జులై 18 :** రైతులకు రూ.2లక్షల మేర ఒకే సారి ఋణ మాఫీ చేయటం చారిత్రాత్మక నిర్ణయమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి తెలిపారు.అందులో భాగంగా మీడియాతో భాగం మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా రైతు ఎల్లప్పుడూ క్షేమంగా ఉండాలనే లక్ష్యంతో, ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానము చేసినవి అన్నియూ కూడా ఒక దాని వెంట మరో పథకం ప్రజలకు అందజేస్తారని, అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, మాయ మాటలు చెప్పే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని భాగం అన్నారు.అంతే కాకుండా సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాత్ర ఉండటం అత్యంత సంతోషకరమైన అంశమని, గ్రామ గ్రామాన ఋణ మాఫీ వేడుకలు జరపాలని,గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సత్తుపల్లిలో జరిగే ఋణ మాఫీ పండుగ వాతావరణంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,అందరూ భారీగా తరలిరావాలని భాగం కోరారు.

# సాయి మందిరంలో దత్త హెూమం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరాసాయి బాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా ఎనిమిదో రోజున సకల ఆటంకములు నివారణ కోసం చందనాభిషేకం దత్త హెూమం నిర్వహించారు. ఆషాఢ శుద్ధ ద్వాదశి ఉదయం 6 గంటల నుండి బాబా వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు భక్తులచేనిర్వహించారు. శ్రీ శిరిడి సాయి మాలధారణ భక్తులచే మాతలచే పట్టణంలో దీప జ్యోతులతో నగర సంకీర్తన నిర్వహించారు. దత్త హెూమ కార్యక్రమంలో గజ్జల కృష్ణమూర్తి మణెమ్మ గుంటి రవి పద్మ మాదినేని దుర్గా ప్రసాద్ సునీత మిట్టపల్లి శ్రీమన్నారాయణ నాగుబండి రామారావు రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు నూకల అన్నపూర్ణ రంగా వాసవి రాయలరోజా మాజేటి నాగ సంధ్య మిట్టపల్లి నరసింహారావు తదితరులు హెూమ కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించారు. గురు పౌర్ణమి వేడుకల్లో గత ఎనిమిది రోజులుగా శ్రీ తాటి కొండాల ఆదిత్య అనంత రామ శర్మ శ్రీ రంగు భట్ల ప్రసాద్ శర్మ శ్రీ ఆశిష్ పాండే మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోసు నల్లమోతు వెంకటేశ్వరరావు చిట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## ఖమ్మం ఎంపీరఘురాం రెడ్డిని రాజ్యసభ సభ్యురాలు వేడుక చౌదరిని సన్మానించిన కట్ల రంగారావు టి పి సి సి ప్రధాన కార్యదర్శి



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గార్లను శాలువా కప్పి. ఘనముగాసన్మానించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన రామ సహాయం రఘురాం రెడ్డి ని, అదేవిధంగా రాజ్యసభ సభ్యురాలుగా శ్రీమతి రేణుక చౌదరి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా వీరిరువురినీ ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు సన్మానించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ఇద్దరు ఎంపీలు కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఎంపీలను సన్మానించిన వారిలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల, సంతోష్, కట్ల నాగరాజు, నంద్రు నాగరాజు, పఠాన్ సల్మాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ.. హర్షం వ్యక్తం చేసిన రైతులు



మల్లారం రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాలు



**ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది( వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి)**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. రుణమాఫీకి మొత్తం 39 లక్షల కుటుంబాలు అర్హత సాధించగా, ఇందులో 60 లక్షల మంది రైతులు ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీకి మొత్తం రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది. గురువారం రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తుండగా, నెలాఖరులోగా రూ.1.5 లక్షల వరకు, ఆగస్టులో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయనున్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రుణమాఫీ ముహూర్తం పెట్టిన ప్రభుత్వం ఆ ప్రక్రియ పూర్తి కాగానే రైతు వేదికల్లో సంబురాలునిర్వహించాలని నిర్ణయించింది. రుణమాఫీ నిధులను విడుదల చేసిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆన్‌లైన్ ద్వారా రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసిందన్నారు " గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుంది. కుటుంబాన్ని నిర్ధరించేందుకే రేషన్ కార్డు ప్రామాణికం. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తున్నామన్నారు. ఆ తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రైతువేదికల్లో వేడుకలు నిర్వహించారు. ఇందుకు సంబంధించి స్థానిక అధికారులు చేసిన ఏర్పాట్లు వల్ల ప్రతి గ్రామం నుంచి రైతులను తరలి వచ్చి రుణమాఫీ సంబరాల్లో పాల్గొననున్నారు. క్లస్టర్లు,డివిజన్ల వారిగా రైతు రుణమాఫీ బోనకల్లు డివిజన్ (3844) మంది రైతులకు, చింతకాని డివిజన్ (3254) మంది రైతులు, మధిర డివిజన్ (2765) మంది రైతులు, ముదిగొండ డివిజన్ (3084 )మంది రైతులు, ఎర్రుపాలెం డివిజన్ (2813) మంది రైతులు మొదట విడత రుణమాఫీలో లబ్ది పొందినట్లు వ్యవసాయ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డీఎన్కే శ్రీనివాసరావు , తాసిల్దార్ వెంకటేశ్వర్లు కరెంట్ ఏ.డి అనురాధ , దెందుకూరు సహకార సంఘం అధ్యక్షులు కోట వెంకట కృష్ణ, సిద్ధినేనిగూడెం సహకార సంఘ అధ్యక్షులు కటికల సీతారామిరెడ్డి మధిర సొసైటీ డైరెక్టర్లు కొంగర రమేష్ , మండదపు రామారావు ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వరరెడ్డి, నిడమానూరి వంశీ , సర్పంచ్ పులిబండ్ల చిట్టి బాబు ,కరివేద రాంబాబు, దుర్గా భవాని , మండదపు రాణి ,కర్నాటి రామారావు , అద్దంకి రవి కుమార్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ కృష్ణ, సిందూర్, అమృత, నికిత, ప్రవల్లిక, గోపి, వేణు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో అంబరాన్నంటుతున్న సంబరాలు

**గత ప్రభుత్వాలు చేయలేని పనిని కాంగ్రెస్ సర్కార్ చేసి చూపించింది- ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి**



**ముదిగొండ,సూర్య మేజర్ న్యూస్:** ముదిగొండ మండలం పరిధిలోని వనంవారి కిష్టాపురం గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ పంట పొలాల్లో రైతులకు స్వీట్లు తినిపించి సంబరాల జరిపిన కాంగ్రెస్ జిల్లా నాయకులు, ముదిగొండ మండల సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని పనిని కాంగ్రెస్ సర్కార్ చేసి చూపించిందని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల రుణ మాఫీ సంబరాలు అంబరాన్నంటుతున్నాయనీ మొదటి విడత ప్రకటించిన జాబితాలో వారి రుణాలు మాఫీ అవుతుండడంతో రైతులు ఆనందంతో ఉప్పొంగి పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ దమ్మాలపాటి సరస్వతి, రైతులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రుణమాఫీ చేసినందుకు రైతుల సంబరాలు

**సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం**



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** రైతులకు లక్ష రుణమాఫీ చేసినందుకు మండలంలో రైతుల సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలతి రామదాసు నాయక్ చిత్రపటాలకు రైతులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతగా రైతులకు లక్ష రూపాయలు మాఫీ చేసిందన్నారు, ఏ ప్రభుత్వలు చేయని విధంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, మేడా ధర్మారావు, చందమామ నరసింహారావు, ముక్తి వెంకటేశ్వర్లు ,కట్ల సత్యనారాయణ, మాలోతు నరసింహారావు, గాలిబ్, చిన్నస్వామి, రోహిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాటిచ్చాం.. చేసి చూపిచ్చినం..









### రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

### రైతులకు లక్ష లోపు రుణమాఫీ చేసిన కాంగ్రెస్.

### పండగ సంబరాలలో రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క ఫోటోలకు పాలాభిషేకం..

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలో రైతు వేదిక లో ఏర్పాటు చేసిన రుణమాఫీ పండగ సంబరాలలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట తూచా తప్పకుండా రెండు లక్షల రుణమాఫీకి కసురత్తులు చేసి లక్షలోపు రుణాలను మాఫీ చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణం మాఫీ చేయడానికి అనేక షరతులను పెట్టి రైతులుకు ఆశ చూపి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీకు ఇబ్బందులు ఉన్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నిధులు సమకూర్చి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం అంటే ఏదైనా ఉంటే అది మా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. మొదటి విడతలు లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేసి, రెండో విడతలో లక్షన్నర రూపాయలు ఉన్న రైతాంగానికి మొత్తం ఒకే సారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. లక్షన్నర పైబడి 2 లక్షల లోపు ఉన్న రైతంగానికి మొత్తం పూర్తిగా రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మాఫీ కూడా ఆగస్టు నెల15 వరకు పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11.50 లక్షల మంది రైతులు లక్ష రూపాయల లోపు రైతులు లబ్ధి పొందినట్లు ఆయన తెలిపారు .రైతు రుణమాఫీ ప్రకటించడంతో రైతాంగం మొత్తం మిఠాయిలు తినిపించుకుంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పురి పూర్ణయ్య తాసిల్దార్ అనంతుల రమేష్ బాబు ఎంపీడీవో ఏ రామయ్య వ్యవసాయ శాఖ అధికారి పల్లెల నాగయ్య మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోరపాటి కిషోర్ కిసాన్ సెల్ మండల నాయకులు కొప్పుల గోవిందరావు చింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి నాగుల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు శేషగిరిరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బందెల నాగార్జున్ సొసైటీ డైరెక్టర్ టైగర్ కొల్లి గోవిందరావు తదితరులు ఈ కార్యక్రమంలో

## లక్ష లోపు రైతులకు రుణమాఫీ హర్షణీయం ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి






**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి లక్షలు రైతులకు రుణమాఫీ చేయటం పరిశీలియమని ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి తెలిపారు. గురువారం మండల పరిధిలోని నాచారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మండలంలో 1370 కుటుంబాలకు రుణమాఫీ లభించనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, పిఎసిఎస్ సీఈఓ నాగలక్ష్మి,తిమ్మారావుపేట ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, మేడా ధర్మారావు,ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ నరేందర్ ,కట్ట సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

## రుణమాఫీలో సాంకేతిక లోపాలు తలెత్తితే పరిష్కారం : ఎమ్మెల్యే రాగమయి







### ఇచ్చిన మాట ప్రకారం పంట రుణమాఫీ

### ఘనంగా పంట రుణమాఫీ సంబరాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిందని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం పెనుబల్లి రైతు వేదిక లో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పంట రుణమాఫీ విడుదల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాకమయి దయానంద్ పాల్గొని రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే రాగమయి తిలకించారు. రుణమాఫీ పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని అన్నారు. దానిలో భాగంగానే రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ లోభాగంగా మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీని అని అన్నారు. రుణమాఫీ విషయంలో సాంకేతికంగా సమస్యలు తలెత్తితే రైతులకు ఇబ్బందులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. సమస్యలను మంత్రుల దృష్టికి, సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులకు అండగా ఉంటుందని అన్నారు. రాబోవు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రి పొంగులేటి, తుమ్మల, జాతీయ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎస్టిఎల్ ఏవో పద్మజ, టెక్నికల్ ఏఓ సుజాత, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఏఈఓ దీపక్ రెడ్డి, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు,చీకటి రామారావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, కాకా వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బాపిరెడ్డి, వంగ నిరంజన్ గౌడ్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, శీలం వెంకటేష్ రెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, దొంతు మాధవరావు, కావిడి శ్రీను, చిలక బత్తుల చెన్నారావు, మల్లెల రాజా, రామకృష్ణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ రైతు వేదికలో రుణమాఫీ సంబురాలు





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** బోనకల్ రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీ సంబురాల కార్యక్రమం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సు(దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వారు తీసుకున్నటువంటి రుణాల వివరాలు, వారికి ఉన్నటువంటి వ్యవసాయ సాగు భూమి వివరాలు, కుటుంబ స్తితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో లక్ష రూపాయలు వరకు ఉన్నటువంటి వ్యవసాయ రుణాలను మాఫీ జమచేయడం జరిగింది. మండల వ్యాప్తంగా మొదటి విడతలో 3844 మంది రైతులు లబ్ధిపొందారు. ఈ కార్యక్రమంలో మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ది సరిత, జడ్పిటీసీ మోదుగు సుధీర్ బాబు, కలకోట సహకార సంఘం చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, టీపిసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగాలి దుర్గారావు, భాగం నాగేశ్వరరావు,బండి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, ధారగాని కళ్యాణి, మరీదు త్రివేణి, మురికిపుడి తేజ, బద్దల కార్తిక్, నాగినేని నాగసాయి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో సమస్యలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్యతో పాటు ఇంకనూ కావలసిన సౌకర్యాల గురించి దృష్టికి తేవాలన్నారు. పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళిక చేయాలి

## రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి







**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై 18:** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళిక చేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టర్ తో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి ప్రణాళికా బద్దంగా ముందుకు నడవాలన్నారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల విషయమై చర్యలు తీసుకుంటామన్నారు. సందర్భంగా సత్తుపల్లి, అశ్వారావుపేట శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంది : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో) :** రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వి. వెంకటాయపాలెం రైతు సీతారాం తో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఎన్ని ఎకరాల భూమి ఉన్నది, ఎంత రుణం తీసుకున్నది, పిల్లలు, ఎం చదువుతున్నది, రుణమాఫీ ఎలా అనిపిస్తుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం నష్టం వచ్చినట్లు, రుణమాఫీ తో తిరిగి వ్యవసాయం చేయడానికి అవకాశం కల్గినట్లు తెలిపారు. తనలాంటి యువరైతులు వ్యవసాయం వైపు మల్లేలా రుణమాఫీ సహకరిస్తున్నదని తెలిపారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, ఉద్యానవన శాఖ అధికారి వెంకట రమణ, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# పెదవాగు వరద ఉధృతిలో చిక్కుకున్న వారిని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

### లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):** రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తో కలసి ఉన్న సమయంలో పెదవాగు వరద ఉదృతిలో చిక్కిన వారి నుంచి రక్షించమని సందేశం రాగా తక్షణమే సీఎం ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో మాట్లాడి హెలి కాప్టర్ సాయంతో కాపాడాలని కోరగా వారు తక్షణమే స్పందించి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ రావడానికి సమయం పడుతుందనే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తో మాట్లాడి తక్షణమే హెలి కాప్టర్ ఏలూరు నుంచి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో మాట్లాడి ఘటనా స్థలికి తక్షణమే వెళ్లి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలతో, హెలి కాప్టర్ తో సహాయ చర్యలు పర్యవేక్షించి కాపాడాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశించారు. పెదవాగు ప్రాజెక్ట్ గేట్లు సాంకేతిక లోపంతో మొరాయించడంతో కట్ట పై నుంచి వరద నీరు పోటేత్తడం తో కట్ట తెగకుండా ఇసుక బస్తాలతో పటిష్ట పరచాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారు మంత్రి తుమ్మల. పెదవాగు ప్రాజెక్ట్ పరిధిలో గల లోతట్టు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పోలీస్ రెవిన్యూ యంత్రాగం కు ఆదేశాలు జారీ చేసారు. భాదితులు ప్రాణాలను రక్షించిన ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందానికి పోలీస్ వారికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.

# కలుపు మందు కొడితే పత్తి చచ్చిపోయింది



### పురుగుమందు షాపు యజమాని నిర్వాకానికి రైతన్నబలి

### కొన్న మందులకు బిల్లు కూడా ఇవ్వనివైనం

### తనకేం సంబంధం లేదంటూ బుకాయిస్తున్న షాపు యజమాని

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కొండ నాలుక కు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు అయింది ఓ రైతు పరిస్థితి పురుగుమందు షాపు యజమాని నిర్వాకానికి ఆ రైతు బలైయ్యాడు. వివరాల్లోకి వెళితే....మండలంలోని బండిపాడు గ్రామానికి చెందిన సన్న కారు రైతు జాటోత్ సుక్కొ తనకున్న ఎకరం పంట చేనులో పత్తి సాగు చేశాడు. పత్తి పంటలో కలుపు బాగా పెరగడంతో పండితాపురం గ్రామంలో ఓ ఫెల్టిలైజర్ షాపులో పియురో కలుపు మందు కొనుగోలు చేశాడు దాన్ని తీసుకెళ్లి తన పంట చేనులో పిచికారి (కొట్టాడు) చేశాడు. రెండు రోజుల తర్వాత చేనుకు వెళ్లి పరిశీలించగా ఉన్న పత్తి మొక్కలు మొత్తం చనిపోయాయి కలుపు మాత్రం యధావిధిగా ఉంది. దీనిపై సదరు పురుగుమందు షాప్ యజమానిని రైతు వెళ్లి నిలదీయగా అలా జరగదని ఏదో మీరే తప్పు చేశారని ఎదురు ప్రశ్నించడంతో రైతు అవాక్కయ్యాడు. ఇప్పటికే ఎకరం పంట చేను దున్నించడానికి విత్తనాలు, ఎరువులు వేయించడానికి కూలీల ఖర్చు ఇప్పటికే 40 వేల రూపాయల పెట్టుబడి వచ్చిందని ఆ రైతు తెలిపారు. నిండా తనను ముంచిన ఫర్టిలైజర్ షాప్ యజమాని పై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరుతున్నారు. నాకులా మరో రైతుకు ఇలాంటి సమస్య ఎదురు కాకుండా చూడాలని ఆరైతు కోరుతున్నాడు.





# అభిమానుల గుండెల్లో "మువ్వ"ల సవ్వడి





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** అతనొక యువ కెరటం. నిజాయితీ, నిబద్ధత, నికచ్చితత్వం అలుపెరుగని పోరాటం ఆయన సొంతం. ప్రత్యర్థులకు సవాల్ విసరడం ఆయన నైజం. ఆయన ఒక చిన్న రైతు రైతుల కష్టాలను నేరుగా చూసిన వాడు. రైతుల కష్టాలు చూసి రైతులకు, ప్రజలకు తన వంతు సేవలు దించాలని ప్రజాజీవితంలోకి అడుగు పెట్టాడు. రైతుల గుండెల్లో "మువ్వ"ల సవ్వడి నింపి రైతులకు అండగా నిలిచి "విజయం" సాధించాడు. అతడే "మువ్వా విజయ్ బాబు"... అభిమానులు పిలుచుకునే విజయ్ అన్న. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి చైర్మన్ గా నియమితులైన జులై 21 వ తేదీన ఒక శుభ ముహుర్తానా భాద్యతలు స్వీకరించనున్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలో ఒక మారుమూల గ్రామం లంకపల్లిలో ఒక సాధారణ రైతు కుటుంబంలో ఆయన జన్మించారు. తన ఊరి ప్రజల కోసం ప్రజాసేవ చేద్దామన్న సంకల్పంతో ప్రజా జీవితంలోకి అడుగులు వేసి రాజకీయ ప్రవేశం చేశారు. నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడుగా అండదండలతో నేతగా ఎదిగారు. పెనుబల్లి సొసైటీ చైర్మన్ గా మూడుసార్లు విజయం సాధించాడు. తన పేరులోనే విజయాన్ని ఇముడుచుకున్న మువ్వా విజయ్ బాబు 2005 కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ గా 2013లో ఖమ్మం జిల్లా టిసిసిబి చైర్మన్ గా, నియమితులయ్యారు. పెనుబల్లి సొసైటీ తో పాటు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అనేక సంస్కరణలు తీసుకొచ్చి రైతులకు బాసటగా నిలిచారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకు ద్వారా రైతులకు అనేక రుణ సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు చదువు, స్వయం ఉపాధి, చేతివృత్తులకు, రుణ సదుపాయం కల్పించి సహకార బ్యాంకులో కూడా రైతులకు ఎన్నో రకాల సదుపాయాలు అవకాశాలు ఉన్నాయని ప్రజలకు తెలిసేలా మువ్వా సేవలు అందించారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా చట్టపరంగా న్యాయ పరంగా ఎదుర్కొని తనదైన శైలిలో అభిమానుల మనసులో ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. అనాధాశర్మలకు, ఆశ్రమాలకు, స్వచ్ఛంద సంస్థలకు చేయూతనందించి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో తన వంతు పాత్ర పోషించారు. నేడు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి




- నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు
- నిబద్ధత, నిజాయితీ, నిక్కచితత్వం ఆయన నైజం
- అంచలంచెలుగా రాజకీయ ప్రస్థానం
- రైతులకు అనేక రకాల రుణ సదుపాయాలు కల్పన
- డిసిసిబి చైర్మన్‌గా రైతులకు బాసట
- సహకార బ్యాంకుల్లో నూతన సంస్కరణలు
- నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా మువ్వ విజయ్ బాధ్యతలు





ముఖ్య అనుచరుడిగా తుమ్మల ఆయన అడుగుజాడల్లో నడిచి మంత్రి తుమ్మల,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా తన బాధ్యతలను నిర్వర్తించనున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో అంచలంచలుగా ఎదిగి తన అభిమానుల గుండెల్లో మువ్వల సవ్వడితో విజయతీరాలకు చేరుతూ మరెన్నో ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు సేవలు అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు. మండల ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నీటిపారుదల అభివృద్ధి సంస్థచైర్మన్ మువ్వా విజయబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ గా బాధ్యతల స్వీకరణ మహెూత్సవంలో పాల్గొనేందుకు మండలంలో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.



# గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించాలి




**విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు**

**బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి**

**బోనకల్లు పోలీస్ స్టేషన్ అకస్మీకంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్**

**ఖమ్మం, సూర్య బ్యూరో :** మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్దాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. గురువారం బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరును పరిశీలించారు సెక్టార్ పోలీస్ అధికారులతో మాట్లాడారు. నేరప్రవర్తన కలిగిన హిస్టరీ షీట్, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాదిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యలను నేరుగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఎస్సైను ఆదేశించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలన్నారు.



# జర్నలిస్టుల రైల్వే రాయితీ పు:నరుద్ధరణపై రేణుకా చౌదరికి ఐ జే యు వినతి



**ఖమ్మం, సూర్య బ్యూరో :** జర్నలిస్టులకు గతంలో ఉన్న రైల్వే రాయితీ సౌకర్యాన్ని పున:రుద్ధరించాలని టి యు డబ్ల్యూ జే ఐజేయు ఆధ్వర్యంలో గురువారం రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి వినతి పత్రాన్ని అందజేశారు. కోవిడ్ కి ముందు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యుల కు రైల్వే ఛార్జీలో 50 శాతం రాయితీ ఉండేదని, కోవిడ్ అనంతరం ఆ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని టీ యూ డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నాయకులు రేణుకా చౌదరికి విన్నవించారు. త్వరలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడి కేంద్రంపై వత్తిడి తీసుకొచ్చి రైల్వేచార్జిలో జర్నలిస్టు కుటుంబ సభ్యులకి 50 శాతం రాయితీ ని పునరుద్ధరింపజేసేందుకు కేంద్రం పై వత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు ,జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,టియూడబ్ల్యుజే నగర అధ్యక్షులు మైసా పాపరావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాల్,జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

## మధిర టౌన్ ఎస్సై సంధ్య



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** ఆంధ్ర నుండి ఖమ్మం వెళుతున్న అక్రమ ఇసుక లారీని గురువారం అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు. ఎటువంటి అనుమతులు బిల్లులు లేకుండా లారీలో ఇసుకను ఆంధ్ర ప్రాంతం మొగుళూరు, కంచికచర్ల నుండి ఖమ్మం కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని స్థానిక వైస్సార్ సెంటర్ వద్ద టౌన్ ఎస్ఐ సంధ్య తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమ ఇసుక లారీని స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. షేక్ మహమ్మద్ పకీర్ తండ్రి జాన్, మొగుళూరు, కంచికచర్ల అనే వ్యక్తి పై 318(4) బి.ఎన్.ఎస్ కింద కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సంధ్య మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మండల వ్యాప్తంగా రైతు రుణమాఫీ సంబరాలు

**-కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నది**
**- లేళ్ల వెంకటరెడ్డి**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం రైతు రుణమాఫీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుల లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చుతూ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులకు రుణమాఫీ పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లేళ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వరంగల్ రైతు డిక్లరేషన్ ను అమలు చేసిందన్నారు. రైతు రుణమాఫీ పథకంతో సుమారు రూ 7000 కోట్లు ను అన్నాదాతల బ్యాంకు ఖాతాలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతుందని, రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీలో రూ 2 లక్షల రుణమాఫీలో భాగంగా ముందస్తుగా రైతు సోదరులకు రూ 1లక్ష రుణమాఫీ చేసారన్నారు. రైతులకు రుణమాఫీ కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు, యల్లంకి పుల్లయ్య, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, దుద్దుకూరి నరసింహారావు, నున్నా కృష్ణయ్య, ధర్మనాయక్, కొదుమూరి కోటేశ్వరరావు , రామిశెట్టి నాగేశ్వరరావు, లచ్చు నాయక్, ఇల్లంగి సుందర్రావు, మిరియాల కిరణ్, పనితి వెంకటేశ్వర్లు, పత్తిపాటి మోహన్, షేక్ మహబూబ్, కోట కుమార్, కిషన్, ఆనగంటి లక్ష్మి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ యూనియన్ సీఐటీయూ నేత ఎదలపల్లి శ్రీను మృతి

**- సంతాపం తెలిపిన సిఐటియు నేతలు.**



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ సీనియర్ నేత ఏదలపల్లి శ్రీను అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకొన్న సీఐటీయూ నాయకత్వం శ్రీను భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. విషయం తెలుసుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రత్నాకరం కోటం రాజు, వంగూరి రాములు శ్రీను మృతికి సంతాపాన్ని వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి నీ హైదారాబాద్ నుండే ఫోన్‌లో తెలిపారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ యూనియన్ కట్టుబాట్లను ఆచరిస్తూ ,కార్మికుల సమస్యలపై చర్చ పెట్టేవాడని కార్మికుల సమస్యలు యూనియన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే వాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమూద్, లక్ష్మణ్ పాసీ, రాము, ఎల్కపల్లి శ్రీనివాస్, రంగయ్య, సీహెచ్ శ్రీనివాస్, అంజి, ట్రైబల్ హాస్టల్స్ యూనియన్ నాయకురాలు ఈసం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంబరాలు..

**- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..**







అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంతో మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టమును గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాదులోని బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వర్చువల్ విధానంతో ప్రారంభించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ సిస్టంలో రైతులందరూ ముఖ్యమంత్రి సమావేశాన్ని వీక్షించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి లక్ష లోపు రుణమాఫీ చేయడం జరిగిందని ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు, రైతులందరూ స్వీట్లు పంచుకుంటూ బాణసంచ కాలుస్తూ సంబరాలు చేసుకుంటూ రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు వనమా గాంధీ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా1 లక్ష రూపాయల రుణమాఫీకి శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న జడ్పీటిసి పైడి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ఎడతెరిపిలేని వర్షాల కారణంగా పట్టణంలోని ప్రధాన రహదారి జలమయమై వాహనాల రాకపోకలు స్తంభించడంతో విషయం తెలుసుకున్న జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు జోరు వర్షంలో ప్రధాన రహదారి వద్దకు చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చేరవాణిలో మాట్లాడి ఎగువ ప్రదేశము నుండి వచ్చే నీటిని ప్రధాన రహదారిపై కి రాకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టపరిచి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు తెలిపారు. శాశ్వత పరిష్కారానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళుతున్నట్లు ఆయన తెలిపారు.

## సారు మా ఊరుకు జర రోడ్డు వేయండి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- పాఠశాలకు వెళ్లి చదువుకోవాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర బురదలో నడిసి వెళ్ళవలసి వస్తుంది. మా కష్టాలను గమనించి సారు మా ఊరికి జర రోడ్డు వేయండి అని చిన్నారులు ప్రాధేయ పడుతున్నారు. మండల కేంద్రానికి అతి చేరువలో ఉన్న కన్నాయిగూడెం గ్రామానికి రహదారి సౌకర్యం లేక అక్కడి చిన్నారులు పాఠశాలకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర బురదలో నడుచుకుంటూ నరసాపురం పాఠశాలకు చేరుకోవలసిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో శాసనసభ్యులు రహదారి మంజూరు అయ్యిందని శంకుస్థాపనలు చేసి ఇన్నాళ్లయిన రహదారి నిర్మించకపోవడంతో విద్యార్థులతో పాటు గ్రామస్తులు రహదారి లేక అనేక అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా తమ గ్రామానికి రహదారి నిర్మించి తమ కష్టాలను తొలగించాలని ఆ గ్రామ ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.



# యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే భవిష్యత్తు ఉంది

**-యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరాల సుధీర్ కుమార్**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ సర్కార్ తోనే యువతకు భవిష్యత్తు ఉందని కనుక తెలంగాణ యూత్ కాంగ్రెస్ లో యువత చేరాలని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ చింతరాల సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ యూత్ సమావేశాన్ని నిర్వహించారు. గురువారం జరిగిన సమావేశంలో యూత్ భద్రాచలం డివిజన్ ప్రెసిడెంట్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యేపోదేం వీరయ్య ఆదేశాల మేరకు యువత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజల సమస్యలు పరిష్కారానికి పనిచేయాలని సూచించారు. యువజన కాంగ్రెస్ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని కనక యువకులు అత్యధికంగా ఈ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పాల్గొనాలని తెలిపారు. పార్టి కార్యకర్తల లే పార్టి నాయకులని ఎన్నుకునే అవకాశం కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఈ ఎన్నికల విధానాన్ని రూపొందించారని ఆయన పేర్కొన్నారు. నాయకుల కు ప్రధాన అనుచరులుగా వ్యవహరిస్తున్న వారే పదవులకు అర్హులు కారని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్త లను పార్టీ గుర్తిస్తుందని కనుక పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు .. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడారి ప్రదీప్ ,చింతి రాల అరుణ్, మనీ, కోలపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, డిపో రమేష్ ,శ్రీకాంత్ ,శేషు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ అకాల మృతి

### – తీవ్ర విచారానికి గురి అయిన ఇల్లందు పార్టీ శ్రేణులు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ గురువారం తెల్లవారు జామున ఖమ్మంలో అకాల మృతి చెందారు. ఆయన మృతి వార్త వినగానే ఇల్లందు మాస్ లైన్, న్యూ డెమోక్రసీ తదితర విప్లవ పార్టీ ల నాయకులు కార్యకర్తలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన రాయల చంద్రశేఖర్ తన చిన్నతనం ఉండే విప్లవ భావాలను కలిగియున్నారు. తోలుత ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం లో చురుగ్గా పనిచేసిన ఆయన 1975 లో పశ్చిమగోదావరి ఏరియా ఫారెస్ట్ దళంలో చేరారు. రెండు సంవత్సరాలు పనిచేసిన అనంతరం వేలెరుపాడు రహస్య దళంలో పార్టీ బాధ్యతలు చేపట్టి పోలీసుల దాడిల నుండి చాకచక్యంగా తప్పించుకున్నారు. అనంతరం జనజీవన స్రవంతిలో కలిసిన చంద్రశేఖర్ లీగల్ కార్యకర్తగా సత్తుపల్లి లో పనిచేస్తుండగా విమల (లీలా కుమారి) పరిచయం కాగా అది కాస్త వివాహం వరకు వెళ్లింది. తర్వాత ఇల్లందు, మహబూబాబాద్ ఏరియాల్లో డి ఎల్ సి సభ్యుడిగాను, ఖమ్మం డిసి సభ్యులుగాను పనిచేశారు. ఈ విభాగంలో రైతుల సమస్యలపై అఖిలపక్ష నాయకులతో కలిసి ఢిల్లీకి వెళ్లి అక్కడ జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తల ఎడల ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించిన రాయల చంద్రశేఖర్ అకాల మరణం పార్టీకి తీరని లోటని మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు చంద్ర అరుణ, పి డి ఎస్ యు జిల్లా నాయకులు పృధ్వి , ఐఎఫ్టియు నాయకులు యాకూబ్ శావలి తదితరులు పేర్కొన్నారు.

**–సంతాపం తెలిపిన వివిధ పార్టీల నాయకులు**

సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ అకాల మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, టిఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, లక్కినేని సురేందర్, ఇల్లందు సిపిఐ పార్టీ నాయకులు ఏపూరి బ్రహ్మం, బంధం నాగయ్య, దేవరకొండ శంకర్ సిపిఎం పార్టీ నాయకులు నభి, మన్నెం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సైదులు, దొడ్డ దానియల్, న్యూడెమోక్రసీ నాయకులు అవునురీ మధు, తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి, రామ్ సింగ్ తదితరులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పేరంటాళ్ల చెరువు కట్టను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – గత రెండు రోజులుగా కురుస్తున్న కొండ పోత వర్షాలకు జలమయమై తెగటానికి సిద్ధంగా ఉన్న పేరంటాళ్ల చెరువు కట్టను అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐబి, ఇరిగేషన్ అధికారులతో ఆయన మాట్లాడారు. చెరువు కట్ట దెబ్బ తినకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారుల కోరారు. ఇలాగే కొనసాగితే చెరువు కట్ట తెగి చెరువు కింద ఉన్న పొలాలు నీట మునుగుతాయని దానివల్ల రైతులకు అపార నష్టం కలుగుతుందని ఆయన అధికారులకు తెలిపారు. ఇటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువు కట్టను పరిశీలించిన వారిలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీనివాసరావు, మైనారిటీ నాయకుల అబ్దుల్ జిన్నా, తదితరులు ఉన్నారు.

# సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్( ప్రజాపంథా )జాతీయ నేత రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –సిపిఐ( ఎంఎల్)మాస్ లైన్( ప్రజాపంథా) జాతీయ నేత రాయల చంద్రశేఖర్ బుధవారం అకాల మృతి చెందారని ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఆ పార్టీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ ,జిల్లా నాయకులు మాచర్ల సత్యం, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అన్నారు.రాయల చంద్రశేఖర్ తన జీవితమంతా విప్లవ రాజకీయాలలో ఉంటూ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ విప్లవోద్యమానికి అంకితమై ప్రజల తరఫున నిలబడ్డాడని అన్నారు. అతి చిన్న వయసులోనే విప్లవ సాయుధ భలగాలలో చేరి 1979 కాలంలో పశ్చిమగోదావరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మణుగూరు, ఇల్లందు,వరంగల్ జిల్లాలలో అడవి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ పార్టీ నిర్ణయం మేరకు ఏజెన్సీ,మైదాన ప్రాంతాలలో ఎక్కడ అంటే అక్కడ పనిచేసేందుకు సిద్ధపడ్డాడని వారు తెలిపారు. అనేక పోలీస్ నిర్బంధాలు, అక్రమ కేసులు,జైలు జీవితం అనుభవించాడని ఎన్ని కష్టాలు ఎదురైనా విప్లవోద్యమాన్ని వీడకుండా చివరి వరకు విప్లవ బాటలో ప్రయాణించాడని అన్నారు. దేశంలో రైతాంగం ఫాసిస్ట్ బిజెపి తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న దేశవ్యాప్త ఉద్యమంలో అన్ని రాష్ట్రాల రైతాంగ నాయకులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని చొరవతో రైతాంగ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యాడని అన్నారు. రాయల చంద్రశేఖర్ విప్లవ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలలో నేటి తరం ఉత్తేజంగా ఉద్యమించేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. రాయల చంద్రశేఖర్ మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, సనప కుమార్, ఈసం కృష్ణ, బోర్ర వెంకన్న,దుగ్గి రాంబాబు, గోగ్గేల వెంకటేశ్వర్లు,ఎడుళ్ళ రామనాథం తదితరులు పాల్గొన్నారు.



# రెండవ ఏఎన్ఎం లను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలి

**-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు వినతి పత్రం అందజేత**

**-మంత్రికి సెకండ్ ఏఎన్ఎం సమస్యలను వివరించిన ఏఎన్ఎం సంఘం**



జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్) – రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను గురువారం సెకండ్ ఏఎన్ఎం యూనియన్ నాయకులు కలిసి వారి సమస్యలను విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రదేశంలో గత 17 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో కుటుంబాల్ని పోషించుకుంటూ ఉద్యోగాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందించామని తెలిపారు. అ సమయంలో కొంతమంది సహచర ఏఎన్ఎంలు కరోనా కాటుకి బలైయ్యారని వివరించారు. ఇన్నేళ్లుగా ప్రజలకు సేవ చేస్తున్నా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. గత ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. తమను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రిని కోరారు. వివిధ దశలుగా తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోరు వానలో సైతం లెక్కచేయకుండా జిల్లా కలెక్టరేట్ ఎదుట కొన్ని నెలల పాటు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తాము నిర్వహిస్తున్న ధర్నా నిరసన కార్యక్రమాలకు సంఘీభావం తెలిపిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేసారు. ఆరోగ్యశాఖ మంత్రి స్పందించి సెకండ్ ఏఎన్ఎం సమస్యలు న్యాయమైనవని, త్వరలోనే వారి సమస్యను పరిష్కరిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు.వారి సమస్యల పట్ల అనుకూలంగా స్పందించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు ఏఎన్ఎం యూనియన్ యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు పార్వతి, అరుణ,ప్రియాంక, మధురిమ,సత్యవతి, ప్రవేణ, జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు

**– రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి**

**– ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ ప్రకటించడం పట్ల రైతులు రైతు వేదికలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన రుణమాఫీ సంబరాల్లో రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రైతులందరూ స్వయంగా వీక్షించేలా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేశారు. అన్ని జిల్లాల రైతులతో స్వయంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రుణమాఫీ అయిన రైతులు ముఖ్యమంత్రితో తమ ఆనందాన్ని పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు, కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో జి వినయ్, విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నర్సింహారావు, ఎంపీపీ బానోత్ పార్వతి, గానుపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, ఎంపీటీసీలు లంక విజయలక్ష్మి, బొర్రా లలిత, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, కొదుమూరి దయాకర్ రావు, మాజీ ఎంపీపీ బాబు, సురేష్, ఫజల్ బక్స్, ఇమ్రాన్, వసీం, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, ఏఈఓ, లు రైతులు, పాల్గొన్నారు.



# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




టేకులపల్లి సూర్య (మేజర్‌న్యూస్) – సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ పిలుపు నిచ్చారు. గురువారం టేకులపల్లి మండల కేంద్రంలోని సేవాఘడ్ లో ఏర్పాటుచేసిన సేవాలాల్ సేన జిల్లాస్థాయి సన్నహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 9న హైదరాబాద్ సరూర్నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను ఆయా జిల్లాల కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు , అనుబంధ కమిటీ నాయకులు శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు కళాకారులు గురువులు జాతి మనుగడ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సంసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించి అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులుగా ప్రణాళిక కమిటీ చైర్మన్, త్రిసభ్య కమిటీ చైర్మన్, ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, రాష్ట్ర కో కన్వీనర్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా అధ్యక్షు ధరావత్ సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ బద్రు నాయక్, లావుడ్యా వెంకటేష్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్, బోడ రమేష్ నాయక్, నవీన్ రాథోడ్ అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, గౌరవ అధ్యక్షులు అజ్మీర బాబు నాయక్, గౌరవ సలహాదారులు గన్న నాయక్ లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు హతి రామ్ నాయక్, బిజెపి నియోజకవర్గ నాయకులు పుణ్యానాయక్, బిజెపి మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ధర్మ జాగరణ సేన మంగీలాల్ నాయక్, జిల్లాలో ఉన్న వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**–గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి వార్డులో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి**
**– ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేయాలి..**
**– మెమోరండం అందజేసిన బిఆర్ఎస్ మండల నాయకులు అకోజు సునీల్**





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండ భద్రాచలం గ్రామపంచాయతీలో వార్డులప్రకారం హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు సునీల్‌కుమార్ అన్నారు. గురువారం జరిగిన గ్రామసభ లో ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రతి వార్డు లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, ప్రతి కుటుంబానికి గ్రామపంచాయతీ ద్వారా దోమతెరలు పంపిణీ కి చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాచలం ఆర్డిఓకే దామోదర్ రావు కు మెమోరండం అందజేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మురుగు కాలువల మరమ్మతులు చేపట్టాలని వర్షాకాలం రోడ్ల మీదికి వరదరాకుండ మురుగు నీటి వ్యవస్థ పై మాస్టర్ ప్లాను రూపొందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై అందించిన మెమోరంటాన్ని అందుకున్న రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కే దామోదర్ రావు సానుకూలంగా స్పందించి వీటిపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు డానియల్ ప్రదీప్, కాపుల సూరిబాబు, గోసుల శ్రీనివాస్, నరసమ్మ ఆదివాసి నాయకుడు కోర్స చిట్టిబాబు దొర, తదితరులు ఉన్నారు.

# ఇల్లందు డిఎస్‌పి ఆధ్వర్యంలో నాకాబంది

**– 50 వాహనాలు సీజ్... పలువురికి కౌన్సిలింగ్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి చంద్ర బాను ఆధ్వర్యంలో సిఐ బత్తుల సత్యనారాయణ, కొమరారం ఎస్ఐ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పోలీస్ లు స్థానిక ఆజాద్ నగర్ లో నాకాబంది నిర్వహించారు. సుమారు 60 మందితో ఆజాద్ నగర్ కాలనీ మొత్తాన్ని సోదా చేసి 50 వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా అనుమానుతులు గా తిరుగుతున్న కొత్త వ్యక్తులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం డిఎస్పి చంద్ర భాను మాట్లాడుతూ కాలనీలోకి వచ్చే కొత్త వ్యక్తులను గురించి సమాచారం ఇవ్వాలని, ఎవరైనా మాదకద్రవ్యాలు, గుట్కా, సారాయి అమ్మినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అయితే సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అదేవిధంగా బస్తి వాసులకుకొత్త చట్టాల పైన అవగాహన కల్పిస్తూ, డ్రైవింగ్ లైసెన్స్ లు, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడపపొద్దని, అంతేకాకుండా నెంబర్ ప్లేట్లు స్పష్టంగా ఉండాలని, అలా లేని వాహనాలను కూడా సీజ్ చేసామన్నారు. ఆజాద్ నగర్ కాలనీలో యువత పెడదారిన పట్టొద్దని, గంజాయి, సారాయికి, ఆల్కాహాలకు, బానిస కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ, హెచ్‌సిఎస్, కానిస్టేబుళ్లు, తెలంగాణ స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# రుణ మాఫి నిధులు విడుదలతో రైతులు సంబురాలు



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ కార్యక్రమం మండలకేంద్రంలోని రైతు వేదిక లో గురువారం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లా పరిదిలోని రైతులతో మాట్లాడటం జరిగింది. ఈ మేరకు ఆళ్ళపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖా అధికారి రామారావు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో మండల వ్యాప్తంగా సుమారు 638 మంది రైతులకు రుణమాఫీ అయినట్లు ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు బాధా సంచా కాల్చి బస్టాండ్ సెంటర్ లో సంబురాలు, జరిపారు. రుణ మాఫి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పిటీసి కొమరం హనుమంతరావు,వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య, విద్యుత్ శాఖ ఎడిఎ కోటేశ్వరావు,ఎ ఈ ఓ. విజయ్ వంశీ అరుణ,కాంగ్రెస్ నాయకులు రామనర్సయ్య,వాసం శ్రీకాంత్,బుర్ర వెంకన్న,భాస్కర్,నులక తాటి శ్రీను,మాజీ ఎంపిటీసి పాపారావు,సమ్మయ్య,తాళ్ళపల్లి వెంకన్న నరెడ్ల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



# లక్షలోపు రైతులకు రుణమాఫీ.

**–మలి విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ.**

**–ఎమ్మెల్యే కోరం కనకయ్య**




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని టేకులపల్లి మండలంలోని ముత్యాలపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక క్లస్టర్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన రూ 2 లక్షల రుణమాఫీని నెరవేయించిందన్నారు. గురువారం లక్షలోపు రుణమాఫీ చేయడం జరిగిందని, ఆగస్టు 15 లోపల రూ 2లక్షల రుణమాఫీ రైతులందరికి అందుతుందని తెలిపారు. రుణమాఫీ కావడంతో రైతులుఅధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, ఎంపీపీ బానోత్ మౌనిక, ఉండేటి ప్రసాద్, అధ్యక్షుడు భూక్య దేవా, ఎంపీటీసీలు, మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, శ్రావణి , గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్, బండ్ల రజిని, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యా......నీట మునిగిన నివాసితులను పట్టించుకోరా.??..





### –వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ ఫైర్..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) – వర్షాలు కురిస్తే ఎగువ ప్రాంతం నుండి వచ్చే వర్షపు నీరు కారణంగా వేద పండితులు విజయ మారుతి శర్మ నివాసం పక్కనున్నటువంటి సుమారు పది కుటుంబాల నివాసాలలోనికి వర్షపు నీరు చేరి ఆ నివాసాలలో ఉంటున్న 60 మంది ఆ కుటుంబాల సభ్యులు నీళ్లు చేరిన నివాసాలలో ఉండలేక రోడ్డును పడుతున్నారని వేద పండితులు విజయ మారుతి శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదే తంతు జరుగుతుందని పలుమార్లు సంబంధిత అధికారులకు సమస్యను తెలిపిన ఇంతవరకు పరిష్కారం చూపలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నీళ్లు దిగువకు వెళ్ళడానికి సరిఅయిన మార్గం లేకపోవడంతో ఇటీవల తూ తూ మంత్రంగా పోసిన మట్టి పూర్తిగా కొట్టుకుపోయి ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి నివాసితులు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆహారం కూడా లేకుండా ఇబ్బందులలో ఉంటే ఒక్కరు కూడా వారి వంక చూడకపోవడం దురదృష్టకరమనే అన్నారు. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరం లాగానే వారికి భోజన వసతులను కల్పిస్తున్నానని ఎన్ని రోజులైనా వారికి వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నాను అని కానీ సమస్యను పరిష్కరించడానికి సంబంధిత అధికారులు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఇకనైనా స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించండి అని కోరితే దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కలిగించిన సీఐ శివప్రసాద్







కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని 3 టౌన్ సీఐ శివప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, డిఎస్పీ ఆదేశాల మేరకు రామచంద్ర హైస్కూల్ విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారుతుందని, వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంతమంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులు తమ తల్లితండ్రులకు వివరించాలని, మత్తు పదార్థాలకు సంబందించిన సమాచారం తెలిస్తే సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని తెలిపారు.

# వర్షకాలంలో విద్యుత్ వినియోగం పట్ల అప్రమత్తంగాఉండాలి

**- విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన**

**- టిజి ఎన్‌పిడిసిఎల్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీరు భీకమ్ సింగ్**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్) సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. భీకమ్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షకాలం సందర్భంగా విద్యుత్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెళ్ళడం వలన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని కోరారు. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు(ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదన్నారు. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు, ఫుట్ వాల్వ్ తాకడం అత్యంత ప్రమాదకరమని ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చునన్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. చాలామంది పశువుల యాజమానులు తమ పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్ల, స్థంబాల దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. వర్షాకాలంలో తడిగా స్థంబాలు ఉండటం చేత ప్రమాదాలు జరిగే ఆవకాశం ఉంది కనుక జాగ్రత్త వహించాలన్నారు. ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్, నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించాలని, ట్రాన్స్–ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమన్నారు. కరెంటు లైన్ల క్రింద పందిరిలు వేసి ప్రమాదాలకు గురవుతున్నారు. పందిరిలు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోగలరు. చేపల వేటకు విద్యుత్ తీగలను అమర్చి చేపలను పట్టడం వలన షాక్ గురై చనిపోతున్నారు. ఇలా చేయడం చాలా ప్రమాదకరం ఎవరు ఇలా చేయకండి. చేపలు పట్టడానికి విద్యుత్ తీగలు వాడరాదు. చట్ట విరుద్ధం. బోరు వేయుచున్నప్పుడు, బోరు పైపులను తీసినప్పుడు పైన విద్యుత్ వైర్లు తాకి కొందరు చనిపోతున్నారు. దయచేసి బోర్లు వేయుచున్నప్పుడు పైన విద్యుత్తు వైర్లు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకొని జాగ్రత్తగా బోర్లు వేయాలన్నారు. జెండా ఎగుర వేయునప్పుడు ఆ జెండా పైపులు రోడ్డుపై వైర్లకు తాకకుండా జాగ్రత్త వహించాలని, వరి కోతల సమయంలో హార్వెస్టర్ల పైకి వెళ్ళినప్పుడు విద్యుత్ తీగలకు తగలకుండా జాగ్రత పడలన్నారు. వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు వైర్లు నేలపై నుండి తీసుకువెళ్ళుతున్నారు. బాటసారులు ఆ వైర్లు చూడకుండా వెళ్ళుతు విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని చోట్ల జంతువుల నుండి పంట రక్షణ కొరకు విద్యుత్తు ఫెన్సింగ్ వేస్తున్నారని, ఇది చట్ట రిత్య నేరం, పంట చుట్టు విద్యుత్తు ఫెన్సింగ్ ఉన్నచోట జాగ్రత్త చాలా అవసరం అటు వైపు వెళ్ళకుండ జాగ్రత్త వహించాలని, పొలాలకు విద్యుత్ కంచెలు వేయరాదన్నారు. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదని, షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్–మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్–పెక్టర్, సబ్–ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ (ఎఇ)ను సంప్రదించి వారి సేవలను పొందాలని సూచించారు. నెలవారీ కరెంట్ బిల్లులో ముద్రించిన ఏఈ ఫోన్ నెంబర్ ఉంటుందని, ఆ నెంబర్ ను సంప్రదించి సేవలు పొందవచ్చునన్నారు.

# రాయల చంద్రశేఖర్ కు ఘన నివాళులు

టేకులపల్లి సూర్య (మేజర్‌న్యూస్)– సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్‌కి ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ఘన నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. విద్యార్థి ఉద్యమం నుండి, నేటి రైతంగ పోరాటాల వరకు అనేక ఉద్యమాలకు నాయకత్వం ఊహిస్తూ, తనదైన శైలిలో ప్రజాఉద్యమాలకు పోరాటాలు నిర్వహించేనాయకుడన్నారు. పార్టీ నిర్మాణం పై పట్టు ఉన్న లీడర్, ఎన్నో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాల నిర్వహించారన్నారు. కుటుంబం మొత్తం ఒక్కొకరిగా రాలిపోతున్న గుండె ధైర్యంతో నిలబడ్డ ప్రజా నాయకుడు, నిత్యం కళ్ళముందే కనబడే నాయకుడు ఇలా అకస్మికంగా చనిపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అనిచంద్రశేఖరన్న మరణం చాలా బాధాకరమన్నారు .కామ్రేడ్ రాయల. చంద్రశేఖర్ అన్న కు విప్లవ జోహార్లు తెలియజేస్తూ వారి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఎవరికి ఇబ్బంది కలగకుండా సైడ్ డ్రైనేజీ నిర్మాణం

**– అందరి ఆమోదయోగ్యంగానే డ్రైనేజీ నిర్మాణం**
**– పాఠశాలలో నీళ్లు నిలువ ఉండకుండా చర్యలు చేపడతాం**
**– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– ఎవరికి ఇబ్బంది కలగకుండానే సైడ్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడుతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గ్రామస్తులకు వివరించారు. గురువారం చంద్రుగొండ మండలంలో ఆకస్మికంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ను గ్రామస్తులు కలిసి జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలని కోరారు.. గత కొద్దిరోజులుగా డ్రైనేజీ వ్యవహారం కొలతల విషయంలో స్పష్టత రాకపోవడంతో కొంతమంది ఇష్టానుసారంగా ఇన్ని అడుగులు అన్ని అడుగులు అని చెప్పుకోవడంతో గ్రామస్తుల్లో ఆందోళనను కలిగించింది. ఇదే విషయంపై ఇటీవల కొంతమంది గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి డ్రైనేజీ వెంటనే నిర్మించాలని రాస్తారోకో నిర్వహించారు. గురువారం కలెక్టర్ వచ్చారనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు నేరుగా ఆయనను కలిసి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. కొంతమంది 30 అడుగుల్లో డ్రైనేజీ నిర్మించాలని కోరారు. మరి కొంతమంది 30 అడుగుల్లో తమ ఇండ్లు కోల్పోతున్నామని. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇండ్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజీ నిర్మించాలని కోరారు. ఇదే విషయంపై జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, గ్రామస్తులకు, భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ నిర్మించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే పంచాయతీ అధికారులకు రోడ్డు సెంటర్ నుంచి 30 అడుగుల వరకు మార్కింగ్ పెట్టాలని సూచించారు. ఆర్అండ్ బి శాఖ అధికారులతో నేను మాట్లాడతానని తెలిపారు. 30 అడుగుల్లో ఇల్లు కోల్పోతున్న వారి జాబితా తయారుచేసి తనకు పంపాలని సూచించారు. ముందుగా ఇల్లు కోల్పోతున్న వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. డ్రైనేజీ విషయంలో ఎవరికి ఇబ్బంది తలెత్తకుండా నిర్మాణం చేపడతామని. దీని విషయంలో గ్రామస్తులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా పరిషత్, మండల ప్రాథమిక, పాఠశాలలో వర్షపు నీళ్లు ఆగకుండా డ్రైనేజీ నిర్మాణం చేపడతా మన్నారు. పాఠశాలలోని వర్షం నీళ్లు డైరెక్ట్ గా మెయిన్ డ్రైనేజీ కలిసే విధంగా పాఠశాల వెనుక ఉన్న గ్రామస్తులను ఒప్పించి అంచనా వ్యయం తయారుచేసి తనకు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, ఎంపీటీసీ ధారా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, కేశబోయిన నరసింహారావు, ఫజల్ బక్షి, పుల్లయ్య, శ్రీనివాస్, మహనోహర్, వెంకటేశ్వర్లు, రాములు, చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాల్లో పాపకొల్లు గ్రామ రైతన్నలు

**–ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. గురువారం సాయంత్రం 4 గంటల రైతులకు రుణమాఫీ పూర్తి చేయాలని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, సొసైటీ డైరెక్టర్ పాపిన్ని వెంకయ్య, రామిశెట్టి వీరయ్య, తాళ్లూరి వీరయ్య, తాళ్లూరి అచ్చయ, బాదావత్ లక్ష్మణ్, పాలేపు నరసింహారావు, తోట రాము, లేగల నరసింహారావు, నిమ్మటూరి వెంకయ్య, అప్పికట్ల పుల్లయ్య, పోగుల శ్రీను, రావుట్ల వెంకటచారి, ధరావత్ రవీంద్రబాబు, ధరావత్ నరసింహారావు, చౌడం శ్రీను, కడియాల సత్యనారాయణ, పులిబండ్ల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాపిన్ని మధుకిరణ్, రామిశెట్టి నరేందర్, రావుట్లా నరేష్ చారి, రాయి సాయి, గుమ్మడి హరి,పూరేటి ఉదయ్, నరేష్, రాయి రాకేష్ కొదుమూరి ముత్యం, రాయి అనిల్, చౌడం అశోక్, మద్దిశెట్టి శివ, భర్మరావు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు గనులను కాపాడాలంటూ రాజ్ భవన్ ఎదుట ధర్నా

**– అరెస్ట్ అయిన ఇల్లందు టీబీజీకేఎస్ నేత జాఫర్ హుస్సేన్**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి బొగ్గు గనులను ప్రవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయొద్దని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ రాజ్ భవన్ ఎదుట ప్లే కార్డ్స్ తో టీబీజీకేఎస్ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తో ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ పాల్గొని అరెస్టయ్యారు. ధర్నాను ఉద్దేశించి టీబీజీకేఎస్ నేతలు మాట్లాడుతూ 43 వేల కార్మికుల ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడాలని, బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ పరం చేయకుండా సింగరేణి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర రైతాంగానికి ఇది పండుగ రోజు

**– ఇచ్చిన హామీమేరకు రుణమాఫీకి పూనుకోవడం అభినందనీయం**
**–మూడు విడతల్లో రుణమాఫీ జరుగుతుంది**
**– కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**





సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏది పండుగ రోజు లాంటిదని, రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రుణాలు మాఫీ ప్రక్రియ చేపట్టి ఇచ్చిన హామీని అమలు చేయడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండల రైతువేదికలో రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రైతులతో కలిసి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ రైతుల తరుపున వారు తీసుకున్న రుణాల మాఫీకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.31వేల కోట్లు విడుదల చేయనుందని, మొదటి దఫాగా రూ.7వేల కోట్లు విడుదల చేసిందని తెలిపారు. రుణమాఫీతో రాష్ట్ర వ్యాప్తంగా 11.42లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఎలాంటి జాప్యం లేకుండా రెండో, మూడో విడత రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసి హామీని నిలబట్టుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రుణమాఫీ విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారులు, బ్యాంకర్లు త్వరితగతిన సరిచేసి రైతులకు న్యాయం చేయాలనీ కోరారు. రైతులకు నష్టం చేసే నిబంధనలు సడలించి ప్రతి రైతుకు న్యాయం చేయాలనీ సూచించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున తక్షణమే కొత్త రుణాలు మంజూరు చేసి సాగు కష్టాల నుంచి రైతులను కాపాడాలని కోరారు. వ్యవసాయ శాఖ అప్రమత్తంగా వ్యవహరించి నకిలీ ఎరువులు, పురుగు మందులు వ్యాపారాన్ని అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య పద్మావతి, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మండల వ్యవసాయ అధికారి జి నర్మదా, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సిపిఐ మండల సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, రైతు సంఘం నాయకులు తాళ్లూరి ధర్మారావు, ఎంపీటీసీ బత్తుల మానస, సిపిఐ మండల నాయకులు వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, గడ్డం రాజేందర్, ఏఈఓ శరత్, ప్రనూష, సిపిఐ కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# ఇది పిసా గ్రామ సభానా ???? జనరల్ సభానా ????

**-ఆర్డీవోని ప్రశ్నించిన ఆదివాసి సంఘాల నాయకులు.**
**-1/70 ,పిసా ,వాల్టా, గిరిజన చట్టాలు అమలు చేయని అధికారులు**
**-ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనుల సంపదను దోచుకుంటున్న దళారులు..**
**-రూ,200 ఇచ్చి అమాయక ఆదివాసులను గ్రామ సభకు తీసుకొచ్చారని ఆరోపణ.**
**-ఆదివాసి సంక్షేమ పరిషత్తు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- పిసా గ్రామసభ లేక జనరల్ గ్రామ సభ అని భద్రాచలం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కే ,దామోదర్ ను గిరిజన సంఘాలు ప్రశ్నించాయి.భద్రాచలం గ్రామసభ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తు గిరిజన 1/70 పిసా, వాల్టా లాంటి గిరిజన చట్టాలను నిర్వీరం చేస్తున్నారని అధికారులపై గిరిజన నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా భద్రాచలం ఆర్డీవోని కే ,దామోదర్ ను సంబంధిత అధికారులను గ్రామ సభలోనే నిలదీశారు. ఈ నేపథ్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమణాదేవి మాట్లాడుతూ.. ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి గిరిజన ఆదివాసి ల హక్కులను కాలరాస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు.. గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, పిసా, వాల్టా, చట్టాల ద్వారా రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులను అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని ఆమె మండిపడ్డారు. అధికారులు అగ్రవర్ణ ఆధిపత్య కులాల దళారుల పక్షాన చేరి బినామీల పేర్లతో నిజమైన గిరిజనులకు అన్యాయం చేస్తూ అగ్రవర్ణ ఆధిపత్యనికి తొత్తులుగా ఉంటున్నారని ఆమె మండిపడ్డారు. ఆదివాసిలను రూ 200 ఇచ్చి గ్రామ సభకు అమాయక ఆదివాసీలను సభకు తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేసారు. అమాయక గిరిజన ఆదివాసిలను బూచిగా చూపించి గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న గిరిజన చట్టాలను తమ చేతిలోకి తీసుకొని అధికారుల అండదండలతో ఏజెన్సీ ప్రాంతంలో ఆధిపత్యం కొనసాగిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. గ్రామ సభకు ఎందుకు వచ్చారో తెలియని అమాయక ఆదివాసీలు అయోమయంలో ఉన్నారని, ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆదివాసీల సంపదను దోపిడీ చేస్తు లక్షల కోట్ల గడిస్తున్నారని ,ఆర్థిక సామాజిక సాంఘిక సాంస్కృతిక దోపిడీ తరతరాల నుంచి కొనసాగుతా ఉందని చట్టాలు గిరిజనుల రక్షణకై ఉన్న ఆ చట్టాలను ఆర్థిక బలం రాజకీయ బలంతో తమ చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారంగా ఏజెన్సీ ప్రాంతంలో వ్యవహరిస్తున్నారన్నారు. రాజ్యాంగ బద్ధంగా గిరిజనులకు ఎన్ని చట్టాలు ఉన్నా వారి బ్రతుకులు మారడం లేదని ఆమె ధ్వజమెత్తారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు, మద్యం వ్యాపారం, ఇసుక వ్యాపారం అగ్రవర్ణ బడా వ్యాపారస్తులు చక్రం తిప్పుతున్నారని ఆదివాసులను కూలీలుగా, బానిసలు గానే చూస్తున్నారని , ఇటువంటి పరిస్థితులు మారకపోతే ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యమాలు ఉవ్వెత్తున లేస్తాయని ఆదివాసుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు ఇప్పటికైనా ఆర్డీవో, పిఓ సమక్షంలో పిసా చట్టం ప్రకారం నిష్పక్షపాతంగా నిర్వహించాలని గ్రూపులకు రాజకీయ నాయకుల కుట్రలకు అతీతంగా అధికారులు వ్యవహరించాలని ఆమె తెలిపారు. ఈ గ్రామసభ కార్యక్రమంలో ఆదివాసి నేతలు కంగాల రమణకుమారి, శీలం దుర్గ, ఉబ్బ వేణు, తెల్లం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రూ 2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం

**-ఎమ్మెల్యే పాయం.**
**- సంబురాలు జరుపుకున్న రైతన్నలు.**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక నాయకులు, మండల రైతులతో ర్యాలీ గా కదిలి పినపాక మండల రైతు వేదిక నందు మండల రైతులు, అధికారులు, స్థానిక నేతలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. అనంతరం రైతు వేదిక నందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు.రైతులకు దేశ చరిత్రలోనే మరుపురాని రోజు అని ఏక కాలంలో 30 వేల కోట్ల పై చిలుకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. గత పది ఏళ్లుగా రుణమాఫీ కాక ఇబ్బందులు పడ్డ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల్లోనే మాఫీ చేసి ప్రజా మన్ననలు పొందిందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో అధికారులు, మండల నాయకులు, స్థానిక నేతలు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్పాంజ్ ఐరన్ యూనిట్ ను పునరుద్ధరించాలి

– రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, ఖమ్మం యం.పి రామసహాయంలకు వినతి

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) –పాల్వంచ పట్టణంలోని స్పాంజ్ ఐరన్ యూనిట్‌ను పునరుద్ధరింలచాలని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డిలకు యన్.యమ్.డీ.సీ స్పాంజ్ ఐరన్ పాల్వంచ సిల్ యూనిట్ఆధ్వర్యంలో కోరారు. గురువారం ఖమ్మంలో వారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనిట్‌ను పునరుద్ధరించి ఇండెక్సన్ ఫర్నిస్ రీ రోలింగ్ మిల్‌ను ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యన్.యమ్.డీ.సీ స్పాంజ్ ఐరన్ పాల్వంచ సిల్ యూనిట్ ఐ.యన్.టీ.యూ.సీ యూనియన్ ప్రధాన కార్యదర్శి బాణోత్ బాలునాయక్, ఐ.యన్.టీ.యూ.సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్‌జలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రవి నాయక్, పాల్వంచ పట్టణ ఐ.యన్.టీ.యూ.సీ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావులున్నారు.



## మైనారిటీలకు గ్రూప్-2లో ఉచిత మాక్ టెస్ట్

**–మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా**



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్–2 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడి సర్కిల్ వారు నిర్వహిస్తున్న 'ఉచిత మాక్ టెస్ట్' లను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులకు ఆన్లైన్ ద్వారా ఈ మాక్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ లోగల స్థానికులకు మైనారిటీ స్టడీ సెంటర్ హైదరాబాద్ లో ఆఫ్లైన్ ద్వారా ఈ మాక్ టెస్ట్ నిర్వహిస్తారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోపు తమ జిల్లాలో గల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయాల్లో తమయొక్క మెయిల్ ఐడి, మొబైల్ నెంబరును అందించి ఆన్లైన్ లింక్ పొందాలని తెలిపారు. ఆగస్టు 1, 2 వ తేదీలల్లో మాక్ టెస్ట్ లు నిర్వహిస్తారని, ఇట్టి అవకాశాన్ని ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గూగుల్ ఫారం, స్కానర్ కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇతర వివరాలకు 8520860785 కు సంప్రదించాలని కోరారు.

## సంఘటితమైతేనే సమస్యలకు పరిష్కారం

**– సమిష్టి నిర్ణయాలతో సంఘాన్ని బలోపేతం చేయాలి**
**– చికెన్ షాప్స్ అసోసియేషన్ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – చిరువ్యాపారులు చేసుకొని జీవనం సాగించే వారు సంఘటితంగా ఉంటేనే వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ చికెన్ షాప్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవన నిర్మాణరంగ సంక్షేమ చట్టం తరహాలో చిరు వ్యాపారులకోసం సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలనీ ఏఐటీయూసీ అనాదిగా పోరాడుతోందని తెలిపారు. ఏఐటీయూసీ, సిపిఐ పోరాటాల ఫలితంగానే కార్మికవర్గానికి, ఉద్యోగులకు అనేక హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయని, కార్మికులు, ఉద్యోగులు అనుభవిస్తున్న ప్రతి హక్కు, సౌకర్యం వెనుక ఏఐటీయూసీ, సిపిఐ కృషి ఉందని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, బ్యాంకుల ద్వారా వ్యాపారాభివృద్ధి రుణాలు అందజేయాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో చిరు వ్యాపారులకు, కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు సమిష్టి నిర్ణయాలతో తమ సంఘాలను బలోపేతం చేయాలనీ, సంఘాల నాయకులు కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెడ్డాడు నగేష్, కౌన్సిలర్ బోయిన విజయకుమార్, నాయకులు నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, చిరువ్యాపారులు, కార్మికులు ఎస్ కె మహబూబ్, ఎండి హబీబ్, నాసర్, బోయపాటి శ్రీను, జగన్, కుమార్, సాదిక్, రాంబాబు, ఎస్.కె.ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని**
**- పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు కోసం కృషి చేయాలి**
**- ప్రజల మౌలిక అవసరాలు తీర్చేవరకు విశ్రమించను**
**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**- ఎమ్మెల్యే సమక్షంలో 100 కుటుంబాలు సీపీఐలో చేరిక**




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో గాజులగూడెం పూసలతండా, ఇందిరానగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్‌కాలనీ, కేశవాపురం ప్రాంతాల నుండి చింత వెంకటరావు, బట్టు బద్రు, బానోత్ శీను, బట్టు వీరన్న, బట్టు పూర్ణమ్మ మాలోత్ పద్మల ఆధ్వర్యంలో సీపీఐలో 100 కుటుంబాలు చేరారు. పార్టీలో చేరుతున్న వారికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సిపిఐ సాబీర్ పాషా ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించడం ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీతోపాటు ప్రజా సంఘాలని విస్తరింప చేయాలనీ అన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి పల్లెకు, బస్తీకి కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం వంటి కనీస మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గడిచిన ఏడునెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, కొన్ని పనులు నిర్మాణ దశలో ఉండగా మరికొన్ని పూర్తయ్యాయని తెలిపారు. నియోజకవర్గానికి మునెపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి నిధులు మంజూరి చేయించడం జరిగిందని తెలిపారు. పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాలు భాధ్యత తీసుకొని ప్రజా సేవలో నిమగ్నం కావాలని కోరారు. లిఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డి.సుధాకర్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, ఇట్టి వెంకట్రావు, ముత్యాల కిరణ్ కుమార్, ఎండీ పాషా, జకరయ్య, వైఎస్ గిరి, ఎస్కే రెహమాన్, కరీం, రాకేష్, కోటి నాగేశ్వరరావు, ఇరుకులపాటి సుధాకర్, రంజిత్, జరుపుల మోహన్, కొత్త సురేష్, బొమ్మగాని సత్యనారాయణ, ఆవుల సతీష్, కురు రమేష్, కృష్ణమూర్తి, శంకర్, గౌస్‌పాషా, ఆదినారాయణ, మాజీ సర్పంచులు భూక్య విజయ్, బాదావత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు జీవితాన్ని నాశనం చేస్తుంది- సీఐ రమేష్‌కుమార్

**– ప్రతి ఒక్కరూ పోలీస్ సేవలను ఉపయోగించుకోవాలి**
**– పాలిటెక్నిక్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన .**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో గంజాయి మత్తుమందు లాపై విద్యార్థి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం టూ టౌన్ పోలీస్ సిఐ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని. చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టాలను కొత్తగూడెం 2టౌన్ పోలీసులు వివరించారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే మాకు తెలియజేయాలని మీ పేర్లు గోప్యంగా ఉంచబడతాయని యువతను కోరినారు. యువకులు, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మత్తు పానీయాలు అలవాటు చేసుకుంటే ఏ విధంగా తమ జీవితాలను నాశనం అయిపోతున్నాయో వివరించడం జరిగింది. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగిస్తే ఆరోగ్యం దెబ్బతిని, మతిస్థిమితం కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. నేరాలు చేసే అవకాశం ఉందని, చదువు మానేసి మత్తు పదార్థాలకు అలవాటు పడి కొందరు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఎస్సైఓ రమేష్ కుమార్ తెలిపారు. బానిసలైన వారు చెడు వ్యవసనాలకు దూరంగా ఉంటూ కొత్త జీవితాన్ని ప్రారంభించాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కొడుకులు బిడ్డలను ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించుకోవాలని కష్టమైన నష్టమైన భరిస్తూ మిమ్ములను చదివిస్తున్నారని గంజాయి మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దని అందరం చేయి చేయి కలిపి గంజాయిని మత్తు పదార్థాలని నిర్మూలిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాలిటెక్నిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాల నుండి వనమా కుటుంబం ఎన్నటికి దూరం కాదు

**– నమ్మిన ప్రజలు, అభిమానుల కోసం చివరిదాకా పనిచేస్తాం**
**– బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో వనమా రాఘవ**





చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – రాజకీయాల నుండి వనమా కుటుంబం ఎన్నటికీ దూరం కాదని, మమ్ములను నమ్ముకొని 40 సంవత్సరాల నుండి మాతో ఉంటున్న ప్రజలు, అభిమానుల, కార్యకర్తలకోసం చివరి దాకా పనిచేస్తామని వనమా రాఘవేంద్ర వెల్లడించారు. గురువారం కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అభిమానుల, ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి కుమారుడు వనమా రాఘవ పాల్గొని మాట్లాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా రాజకీయాల నుండి తప్పుకునే ప్రసక్తే లేదని, ఎవరెన్ని గ్లోబల్ ప్రచారాలు చేసినా చివరిదాకా రాజకీయాలలో వనమా కుటుంబం ఉంటుందన్నారు. అధికారం లేదని ఎవరు అధైర్యపడకండి, మీకు అండగా, మీకు తోడుగా వనమా కుటుంబం ఎల్లప్పుడూ ఉంటుందని, కేసిఆర్, కేటిఆర్‌లయే మన నాయకులన్నారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర గల కుటుంబం వనమా కుటుంబమని, ఎంతో మంది ఆత్మీయులు, అభిమానులు, కార్యకర్తలను సంపాదించుకున్నామని, వారిని వదులుకునే ప్రసక్తే లేదని, చివరి దాకా వారికోసమే ఉంటామన్నారు. కొంత మంది స్వార్థపరులు మాతో లబ్ది పొంది, మమ్ములను వదలి వెళ్లారని, అయినా వెనుకడుగు వేసేది లేదని, ఎంతమంది మాకు వెన్నుపోటు పొడిచి, మా నుండి దూరమైనా కొత్త నాయకులను తయారు చేసుకుంటామన్నారు. గెలుపు ఓటములు ఎన్నో చూసామని,, మరలా బిఆర్ఎస్ పార్టీ పుంజు కోవడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం వనమా కుటుంబానికి తల్లిలాంటిదని, నియోజకవర్గంలో ఏ పల్లెకు పోయినా, ఏ వార్డుకు పోయినా 5 సార్లు ఎంఎల్ఏగా, మంత్రిగా వనమా చేసిన అభివృద్ధిని ఎవరు తుడిచి వేయలేరు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాని, వనమా కుటుంబాన్ని ఇడిచి పోయినా బెదిరేదిన, అదిరేది లేదని, వారిని దేవుడే చూసుకుంటాడన్నారు. వనమా కుటుంబం ఎంతో మందిని కౌన్సిలర్లుగా, జెడ్‌పిటిసిలుగా, ఎంపిటిసిలుగా, అనేక రకాలైన ప్రజా ప్రతినిదులుగా చేసామని, వనమా ఎంఎల్ఏగా ఉన్నప్పుడు మంజూరు చేయించిన నిదులతోనే కొత్తగూడెం నియోజవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుచున్నాయన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మునిసిపాలిటీలకు ఒకేసారి 225 కోట్లు మంజూరు చేయించిన ఘనత వనమాకే దక్కుతుందని, స్థానిక సంస్థల ఎన్నికలు రాబోవుచున్నవి, కష్టపడి పనిచేద్దాం. గ్రామాలలో, వార్డులలో కొత్తతరం నాయకులను చేరదీసి, వారికి అండగా ఉందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపిపి బదావాత్ శాంతి, లక్ష్మీదేవిపల్లి ఎంపిపి భూక్య సోనా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు రుక్మాంగ్దర్ భండారి, అంబుల వేణు, విజయ్, వేముల ప్రసాద్, దూదల బుచ్చయ్య, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ, బిఆర్ఎస్ నాయకులు సాదిక్ పాషా, బత్తుల శ్రీను, తెలుగు అశోక్, అరుణ్, మేకల నాగబాబు, బాచి, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు నిర్మల, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, ఎండి.గౌస్, ఆవునూరి చంద్రయ్య, ఖాజా భక్ష్, ఎస్డి. హైమద్, బొమ్మిడి శ్రీకాంత్, దూదల కిరణ్, మున్నా, ఈశ్వర్, అమీద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టరును కోరిన ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – విస్తారంగా వర్షాలు కురుస్తున్న పరిస్థితిలో అధికార యంత్రా%శీ%గాన్ని అప్రమత్తం చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టరును కోరారు. ప్రధానంగా గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉన్నందున పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణనష్టం జరగకుండా చూడాలని, సకల సౌకర్యాలు కల్పించి పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి వరద బాధితులను కేంద్రాలకు తరలించాలను కోరారు. విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పారిశుద్య నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు ధ్వంసమైన గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, ముంపుకు గురైన గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో, గుడిసెల్లో నివాసం ఉండే పేదలు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు సంభవిస్తే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలని, కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో భాగస్వామ్యం కావాలన్నారు.

# జగన్నాధపురం రైతువేదికలో రుణమాఫి ప్రారంభం



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని జగన్నాధపురం రైతువేదికలో రుణమాఫి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. మండలంలోని 1219 మంది రైతులు రూ.లక్ష వరకు మాఫికి అర్హత పొందారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు రుణమాఫీ కార్యక్రమం 200 రైతులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బరపాటి వాసుదేవరావు, ఎం.పి.టి.సి ఉషారాణి, తాసిల్దార్ వివేక్, ఎ.పి.ఒ నారాయణ, ఎ.ఒ, ఎ.ఇ.ఒ లు పాల్గొన్నారు.

# సింగరేణి పరీక్షలకు సర్వం సిద్ధం

- ఈ నెల 20 న మొదలు కానున్న కంప్యూటర్ బేస్డు పరీక్షలు
- 272 ఎక్స్టర్నల్ పోస్టులకు 18,665 మంది పోటీ
- తొలిసారిగా సింగరేణిలో కంప్యూటర్ బేస్డు పరీక్షలు
- హైదరాబాద్ లో 12 కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు
- పరీక్షకు ముందు, తర్వాత అభ్యర్థుల బయోమెట్రిక్ నమోదు
- పరీక్షకు అర గంట ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేయడం జరుగుతుంది
- మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి
- సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి సంస్థ లో గత మార్చి నెల 1 వ తేదీన విడుదల చేసిన ఉద్యోగ ప్రకటన లో భాగంగా మొత్తం 10 కేటగిరీలలో 272 ఎక్స్టర్నల్ పోస్టుల భర్తీకి హైదరాబాద్ కేంద్రంగా ఈ నెల 20, 21వ తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేసినట్లు వెల్లడించారు. అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలన్న ఉద్దేశంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలను(సీబీటీ) నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీ పరీక్షల నిర్వహణలో విశేష అనుభవం ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఈడిసిఐఎల్ వారి ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం హైదరాబాద్ జంట నగరాల్లో 12 పరీక్ష సెంటర్లలో ఈ పరీక్షలను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే మోసగాళ్ల వలలో పడొద్దని, శ్రమను నమ్ముకొని పరీక్షలో విజయం సాధించాలని సూచించారు. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసగించాలని చూస్తే వారి వివరాలను కంపెనీ విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం అభ్యర్థులకు ప్రత్యేక సూచనలు జారీ చేసింది. అభ్యర్థులు ఒకరోజు ముందే తమ సెంటర్లు ఎక్కడ ఉన్నాయి అనేది తెలుసుకోవాలి. పరీక్షకు గంటన్నర ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయబడతాయి. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు ఏదేని ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు తీసుకురావాలి. పరీక్షా కేంద్రంలో బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల పరీక్షకు ముందు, తర్వాత వారి బయోమెట్రిక్ వివరాలు సేకరించడం జరుగుతుంది. అడ్మిట్ కార్డులో తెలిపిన సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలాగే ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులు డౌన్ లోడ్ చేసుకోవడంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లైతే హెల్ప్ డెస్క్ నెం. 08744-249992 ను సంప్రదించవవచ్చు.

# ముఖ్యమంత్రి గారూ ...పోడుసాగుదారులు పండుగ చేసుకోవద్దా?

- -పోడు సాగు దారులకు రైతు బంధు, రుణమాఫీ ఎందుకివ్వరు ?
- -పోడు సాగు చేస్తున్న గిరిజన,గిరిజనేతర పేదలకు హక్కు పత్రాలు ఇవ్వాలి.
- -ఫారెస్ట్ అధికారుల వేదింపులు ఆపాలి.
- -వలస ఆదివాసులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి.
- -ఏఐఏ డబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్






కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన గిరిజనేతర పేదలందరికీ హక్కు పత్రాలు, రైతు బంధు, రుణమాఫీ ఇవ్వాలని, వలస ఆదివాసులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏ డబ్ల్యూయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని అయిలయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోడు భూముల సాగు దారుల సమస్యల పరిష్కారం కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు, యలమంచిలి వంశీ, నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను పండుగ చేసుకోవాలన్నారు. మరి పోడు సాగు దారులకు పండుగ లేదా? వారేం పాపం చేశారని ప్రశ్నించారు. పోడు సాగు దారులకు రైతు బంధు, రుణమాఫీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పోడు సాగు దారులపై ఫారెస్ట్ అధికారుల వేదింపులు ఆపే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని ,వలస ఆదివాసుల కు ఎస్టీ కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని, హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 83,341 మంది 2,97,410 ఎకరాలలో సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేస్తే 21,578 దరఖాస్తులు పెండింగ్ లో పెట్టారని ఆయన విమర్శించారు. నేడు సాగులో ఉన్న గిరిజన, గిరిజనేతర పేదలను ఆదునిక పద్దతిలో వ్యవసాయం చేయవద్దని, యంత్రాలు వాడవద్దని ఫారెస్ట్ అధికారులు వేధిస్తున్నారని తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూముల జోలికి రావద్దని హెచ్చరించారు, వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య లు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కుల కోసం పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరించారు. పోరాడి పట్టాలు సాధించుకున్నామని ఆ భూముల అభివృద్ధికి త్రీ ఫేస్ విద్యుత్, సాగునీటి బోర్లు ఐటీడీఏ ద్వారా మంజూరు చేయాలని వారు కోరారు. జిల్లా ఒక్క ఎకరం భూమి కూడా వదులుకోవద్దని వారు తెలిపారు. ధర్నా నిర్వహిస్తున్న ప్రజల వద్దకు జాయింట్ కలెక్టర్ వచ్చి వినతి పత్రం తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, నాయకులు దొడ్డ రవికుమార్, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, గడ్డం స్వామి,కొండబోయిన వెంకటేశ్వర్లు,వాంకుడోత్ కోబల్,ఆలేటి కిరణ్, బత్తుల వెంకటేశ్వర్లు, కొమరం కాంతారావు, మచ్చ రామారావు, ఈసం నర్సింహారావు, యాసా నరేష్, జంగిలి వెంకటరత్నం,వినోద, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగంతో యువత బతుకు ఛిద్రం

-విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం



జూలూరుపాడు,సూర్య( మేజర్ న్యూస్)- మత్తు పదార్థాల నివారణా దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం ఎస్పి రోహిత్ రాజ్ సూచనలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో గురువారం జూలూరుపాడు సాధన కాళాశాల, సెయింట్ అంథోని స్కూల్ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలొ ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాల రహిత సమాజమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత సులభ తరంలో డబ్బు సంపాదన కొరకు చెడు మార్గాల వైపు వెళుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే డ్రగ్స్,మత్తు పదార్థాలను తరలించే వ్యక్తులుగా మారుతున్నారని తెలిపారు.మత్తు పదార్థాలలో తరలించడం లేదా వాడడం వల్ల యువత భవితవ్యం అగమ్యగోచరంగా మారుతుందని తెలిపారు.మాదకద్రవ్యాలను వాడడం వల్ల అనేక మానసిక సమస్యలు తలెత్తి జీవితం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయిలో యువత నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, స్కూల్ ప్రిన్సిపాల్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు పాషా దీక్షకు బిఆర్ఎస్ పార్టీ సంఘీభావం

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓల్డ్ పెంక్షన్ అమలు చేయాలని కోరుతూ 108 రోజుల ఫలహార దీక్ష చేస్తున్న విషయం విదితమే. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దీక్ష చేపట్టి పద్దెనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సంధర్భంగా ఆళ్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాయం నరసింహారావు మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్ స్కీం, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్ సిటిలకు ఓటు హక్కు తదితర న్యాయపరమైన హక్కుల కోసం దీక్ష చేస్తున్న పాషాను ఈ సందర్భంగా అభినందించారు. ఉపాధ్యాయుడు పాషా డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల, బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, నడిమిగూడెం మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కొమరం సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# సేఫ్టీ ట్రై పార్టీయెట్ మీటింగ్ కు అన్ని యూనియన్ లను ఆహ్వానించాలి

**– డైరెక్టర్ పి.పి కి టీబీజీకేస్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేత**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్లకు అన్ని యూనియన్ లను ఆహ్వానించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ కోరారు. ఈ క్రమంలో డైరెక్టర్ పి.పి కి టీబీజీకేస్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ సింగరేణి లో కార్మిక సంక్షేమం,సింగరేణి పురోగతి సాధనను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ట్రేడ్ యూనియన్ గా సింగరేణి లో కొనసాగుతున్నామన్నారు. సింగరేణి యాజమాన్యం వారు 2023 వడిసెంబర్ 27న సంవత్సరంలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో కార్మిక సంఘాలతో అర్. యల్. సి,సింగరేణి యాజమాన్యం వారు జరిపిన చర్చల్లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే విదంగా ఒప్పందం చేసి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటియూసి గుర్తింపు కార్మిక సంఘం గా, ఐఎన్ టియూసి ప్రాతినిధ్యం సంఘంగా గెలిచాయన్నారు. సింగరేణి నందు ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చి నేటికి ఏడు నెలలు గడుస్తున్నప్పటికి వారికి ఏటువంటి గుర్తింపు హోదా పత్రాలు ఇవ్వలేదు. ఇవ్వకపోవడానికి గల కారణాలు కూడా యాజమాన్యం నేటి వరకు ఏటువంటి ప్రకటన చేయలేదన్నారు. ఎలాంటి గుర్తింపు హోదా పత్రాలు లేని ఏఐటీయూసీ,ఐఎన్ టియూసి కార్మిక సంఘాలతో యాజమాన్యం అధికారిక చర్చలు చేయడం జరుగుతుంది... ఎలాంటి హోదా పత్రాలు ఇవ్వకుండా వారిని అధికారిక కార్యక్రమాలకు పిలవాడన్ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.సింగరేణి యాజమాన్యం వారు రక్షణ చర్యలో భాగంగా ఈనెల19 న రక్షణ ట్రై పార్టీ యెట్ మీటింగ్ను సింగరేణి భవన్ లో నిర్వహిస్తున్నారని తమకు సమాచారం ఉంది.. అధికారిక హోదా పత్రాలు రాని కార్మిక సంఘాలతో ట్రై పార్టీయెట్ మీటింగ్ చేయడం ను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణి లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘాలకు అధికారికంగా గుర్తింపు హోదా పత్రాలు అందే వరకు ట్రై పార్టీయెట్ మీటింగ్ మొదలు ప్రతి అధికారిక కార్యక్రమాల్లో అన్ని కార్మిక సంఘాలను సింగరేణి యాజమాన్యం పక్షపాత ధోరణి లేకుండ సమానంగా చూడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గా తెలియ పరుస్తున్నానమన్నారు . ఈ కార్యక్రమాలు టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

# తెలంగాణలోని బొగ్గు సిరులను సింగరేణికే కేటాయింపు చేయాలి



**– రాజ్‌భవన్‌ను ముట్టడించిన టిబిజికెయస్, ఇతర కార్మికసంఘాల నాయకుల అరెస్ట్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకుని సింగరేణి గనులను సింగరేణికే కేటాయింపు చేసేందుకు ప్రత్యేక చట్టం తీసుకరావాలని టిబిజికెఎస్, ఇతర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టిబిజికెయస్ రాష్ట్ర అద్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, టీఆర్ఎస్ కెవి అధ్యక్షులు రాంబాబుయాదవ్ సారధ్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని గురువారం హైద్రాబాద్ రాజ్‌భవన్‌ను ముట్టడించారు. తెలంగాణ సింగరేణి బొగ్గుబ్లాక్‌లను సింగరేణికే కేటాయింపు చేయాలని నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున రాజ్‌భవన్ వైపు వెళ్ళగా పోలీస్‌లు అడ్డుకొని అరెస్ట్ చేసి యస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయింపు చేసే వరకు పోరాటం ఆపేది లేదని అన్ని రకాల పార్టీలను, సంఘాలను, కోల్ బెల్ట్ ఏరియా ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున రానున్న రోజుల్లో పోరాటాలు చేయడానికి ఐక్యంగా ముందుకు సాగుతామని వారంత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిల్లో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, టిఆర్ఎస్ కెవి అధ్యక్షులు రాంబాబుయాదవ్, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్స్ గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, కిరణ్, నాగెల్లి, బంగారి పవన్, జాఫర్, హుస్సేన్, బడితల సమ్మయ్య, అవినాశ్,నరేష్ నేత, కిరణ్‌తోపాటు ఇతర కార్మిక సంఘాల నాయకులున్నారు.





## ధర్నా నిర్వహిస్తున్న సింగరేణి కార్మికులు, నాయకుల అరెస్ట్ దారుణం

**– సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – వేలం ద్వారా బొగ్గు బావులను ప్రైవేట్ వారికి దారాదత్తం చేసే ప్రభుత్వ దుచర్యలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ముందు ధర్నా నిర్వహిస్తున్న సింగరేణి కార్మికులను, యూనియన్ నాయకులను అరెస్టు చేయడం ధారుణమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ నెల 5వ తేదీన సింగరేణి వ్యాప్తంగా అన్నీ కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించి, 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు అన్నీ ఏరియాల జి.ఏం ఆఫీసుల ముందు, కొత్తగూడెం హెడ్ ఆఫీసు ముందు రిలే నిరాహారదీక్షలు నిర్వహించినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి స్పందన రాలేదు. ఇందులో భాగంగా రాజ్‌భవన్ ముందు ధర్నా నిర్వహిస్తుండగా అరెస్టులకు పాల్పడటం ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ధోరణికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ దుశ్చర్యలకు భయపడి వెనక్కి తగ్గేది లేదని భవిష్యత్తులో పోరాటలని మరింత ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పోరాట కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్, యూనియన్ సెంట్రల్ నాయకులు ఏం.రంగయ్య, వెంకటస్వామి, ఎస్.సత్యనారాయణ, వంగ వెంకట్, వీరస్వామి, అన్నీ ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి- డిఎస్పి.

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**



యువత మత్తు పదార్థాలు, గంజాయికి దూరంగా ఉండాలని కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అబ్దుల్ రహమాన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు బాపూలే డిగ్రీ– జూనియర్ కాలేజీ లోని విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల అలవాట్లు కార్యాచరణ పై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు పర్యక్షిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు రోడ్లు, కాలవట్లు పైకి నీళ్లు ప్రవహించడంతో వాటిని డిఎస్పి పరిశీలించి వర్షాలకు వాహనదారులు పాదాచారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలకు అవసరమైతేనే బయటికి రావాలని సూచించారు. ఆయన వెంట సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

